నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం 10 మార్చి 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల



తర్లుపాడు సచివాలయం వద్ద ఉన్న వాలంటీర్లకు ఇచ్చే గిఫ్టులు

**వాలంటీర్లకు గిఫ్టులు సిద్ధం.. మెప్మా, డ్వాక్రా మహిళలకు ఒత్తిళ్లు సిద్ధం.. జనాలను తోలేందుకు కూలీ రూ.750లు సిద్ధం.. వాహనాల కోసం ప్రైవేటు విద్యా సంస్థలను బెదిరించేందుకు వైకాపా సిద్ధం.. వాహనాల్లో ఎక్కించేందుకు మద్యం, తాయిలాలు సిద్ధం.. సరిపడని స్థలంలో 15 లక్షలు వస్తారని అబద్దాలు ప్రచారం చేసుకునేందుకు వైకాపా సిద్ధం అన్నట్లు మేదరమెట్లలో జరిగే సిద్ధం సభ సిద్ధమవుతోన్న ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.**

# 'సిద్ధం' కు కూలీ రూ.750

- ప్రజలను బలవంతంగా తరలించేందుకు కుయుక్తులు
- ప్రతి నియోజకవర్గం నుంచి 15 వేల మందిని తరలించాలని ఆదేశాలు
- ఆర్టీసీ బస్సులన్నీ సభకు తరలింపు, బస్సుల్లేక ప్రయాణీకుల అవస్థలు
- బస్సులో ఎక్కేవారికి మద్యం, భోజనం, రూ.750లు
- డ్వాక్రా, మెప్మాలోని మహిళలపై సభకు రావాలని ఒత్తిళ్లు
- సభకు బస్సులు ఇవ్వాలని విద్యాసంస్థలకు బెదిరింపులు
- జనాలు తరలించేలా వాలంటీర్లుకు నజరానాలు, గిఫ్టులు
- వాలంటీర్లను పర్మినెంట్ చేస్తామని ఆశపెడుతున్న వైనం
- తర్లుపాడు సచివాలయం వద్ద వాలంటీర్లకు గిఫ్టు మూటలు
- 200 ఎకరాల్లో 15 లక్షలు మంది వస్తారని అబద్ధపు ప్రచారం

సూర్యప్రతినిధి, ఒంగోలు

అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో నేడు జరగనున్న వైకాపా సిద్ధం సభకు వైకాపా వక్రమార్గాలు పట్టింది. భారీ జన సమీకరణకు వైకాపా నాయకులు ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి చర్యలు చేపట్టారు. ప్రతి నియోజవకర్గం నుంచి 15 వేలకు పైగా జనాలను సభకు తరలించాలని అధిష్టానం నుంచి ఆదేశాలు రావడంతో ఆ టార్గెట్‌ను పూర్తి చేసేందుకు ప్రజలను ఇబ్బందులు పెట్టేందుకు కూడా వెనకాడటం లేదు. ఇప్పటికే రీజియన్ పరిధిలో సుమారు 500 ఆర్టీసీ బస్సులను సభకు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. శనివారం నుంచి బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రతి డిపోలోను ప్రజలు పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో మూడు బస్సులను ఏర్పాటు చేసి జనాలను తరలించే బాధ్యతలను నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు వాలంటీర్లకు, స్థానిక వైకాపా

మిగతా 3లో



దర్శిలో రోడ్డుపైనే వాలంటీర్లకు నగదు పంపిణీ





6 లో...

## అంగరంగ వైభవంగా నిర్మమహేశ్వర స్వామి రథోత్సవం

# బాలినేని నీకు బుర్రుందా?!

- టిడిపిపై విషప్రచారం మానుకోవాలి
- పేదల స్థలాలకు టిడిపి అడ్డు అంటూ అబద్దాలు
- నీ మాయమాటలను ఒంగోలు ప్రజలు నమ్మరు
- జగనన్న ఇళ్ల పట్టాల్లో అన్నీ అక్రమాలే, అనర్హులకు ఇళ్ల పట్టాలు
- విఆర్వో భార్యకు ఇంటి స్థల పట్టాను ఎలా ఇచ్చారు
- మీడియాతో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్
- బోగస్ ఇళ్ల పట్టాలపై చర్చకు సిద్ధమా: షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: బాలినేని నీకు బుర్రుందా... టిడిపిపై విష ప్రచారం చేయడం మానుకోవా అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ బాలినేనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేపదే టిడిపిపై బురద జల్లే విధంగా ప్రజలకు అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. శనివారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌తో కలిసి దామచర్ల మీడియాతో మాట్లాడారు. పేదల ఇళ్ళ పట్టాలకు టిడిపి అడ్డుపడుతుందని పదేపదే బాలినేని ప్రజలకు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్ని సార్లు చెప్పినా బాలినేని బుద్ధి

మిగతా 3లో

# నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..

- దర్శిలో టిడిపి జెండాను రెపరెపలాడిస్తాం
- అభ్యర్థి ఎవరైనా, వారి గెలుపునకు అహర్నిశలు కృషి
- దర్శి గెలిచి చంద్రన్నకు కానుకగా ఇస్తాం
- రెండు రోజుల్లో దర్శిలో ఇంటింటా పర్యటిస్తాం
- నేతలను సమన్వయం చేసుకుంటూ శ్రమిస్తాం
- దర్శి టిడిపి నూతన ఇన్‌చార్జ్ గోరంట్ల రవికుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: దర్శిలో అసెంబ్లీ అభ్యర్థి ఎవరైనా సరే వారి గెలుపునకు అహర్నిశలు శ్రమించి, అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని దర్శిని చంద్రబాబు నాయుడికి గిఫ్ట్‌గా ఇస్తామని దర్శి టిడిపి నూతన ఇన్ చార్జ్ బాధ్యతలు చేపట్టిన గోరంట్ల రవికుమార్ ధీమాను వ్యక్తం చేశారు. నాపై నమ్మకంతో దర్శి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పజెప్పిన పార్టీ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకి పదవీ రావడానికి సహకరించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు,

మిగతా 3లో



## రామాయణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన విశ్వహిందూ పరిషత్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణంలోని శీలం వారి పాలెం రామాలయంలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో రామరక్షాస్తోత్రం, రాముని పాటలు పాడటం జరిగింది.ముత్తైదువులకు పండు తాంబూలం ఇవ్వటం జరిగింది. తదనంతరం విశ్వ హిందు పరిషత్ సంస్థ యొక్క కార్యక్రమాలు గురించి మన సంస్కృతిని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరావు, సాంబశివరావు, మోహనరావు, అంగళకుదురు నటరాజన్, గృహలక్ష్మి, మాలతీ, కళ, లలిత రజిని, శివ, ప్రమీల ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 487 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నిన్న 487 వ రోజు బాపట్ల కి చెందిన కాకా శ్యామ్ ప్రసాద్ 6వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు ప్రవీణ్ కుమార్, వేణు గోపాల్ సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేశారు.

## మహాశివరాత్రి మహోత్సవాలు హిందూ ఐక్య కార్యచరణ సమితి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్:హిందూ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నందిరాజు తోట శివాలయంలో మహా శివరాత్రి మహోత్సవాలు ఐదు రోజులు12 అఖండ జ్యోతులతో,అఖండ నామ సంకీర్తనతో,నిత్యాన్న దానంతో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో అహర్నిశలు శ్రమించి,విజయవంతం చేసిన కార్యకర్తలకు, భజన, కోలాట బృందాల గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బెజవాడ వెంకటేశ్వర్లు, పడమట చెంచయ్య, మరీదు వెంకటేశ్వరరావు,పడమట నాగ మల్లేశ్వరరావు,మేకా కొండలరావు, విమల పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష పరికరాలు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలోని ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉప్పాల కాసులు పరీక్షకు ఉప యోగించే పరికరాలను బహూకరించారు. శనివారం పాఠశాల విద్యార్థులు 110 మందికి రైటింగ్‌ప్యాడ్, పెన్, స్కేలు, జామెంట్రీ బాక్స్ తదితర పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని అభినందించారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్నికల పొత్తులు: జనసేన పార్టీ కార్యదర్శి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రయోజనాలు,ప్రజల సంక్షేమం కోసమే జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపి, టిడిపి పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు.శనివారం వేమూరులో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, తెలుగుదేశం,జనసేన పార్టీలతో బిజెపి కలసి రావటం శుభపరిణామమని,పొత్తుతో రానున్న ఎన్నికల్లో విజయ డంకా మోగిస్తామని ఆమె తెలియజేశారు. జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ ఏనాడు అధికారం కోసం ప్రాకులాడే మనిషి కాదని కేవలం రాష్ట్ర ప్రయోజనాలు,రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచకాలు నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకే తెలుగుదేశం పార్టీతో కలిసి పని చేసేం దుకు అంగీకరించారని గుర్తు చేశారు. జనసేన పార్టీ నాయకులు,పార్టీ శ్రేణు లు అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు తెలుగుదేశం, జనసేన అభ్యర్థులను గెలిపించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.వేమూరు నియోజకవర్గం లో జనసేన, తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనంద్ బాబు గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారని తెలియజేశారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,నా ఎస్సీలు,నా బీసీలు అంటూ మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని,అదేవిధంగా డ్వాక్రా మహిళలను మరోసారి వంచించేందుకు ప్రయత్నిస్తున్నారని దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనురాధ పేర్కొన్నారు.జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. తెలుగుదేశం జనసేన,కార్యకర్తలు సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు సాగాలని అనురాధ పిలుపునిచ్చారు.సమావేశంలో చావలి ఎంపిటిసి గాజుల నగేష్, ఎంపీటీసీ వెలివెల సుబ్రమణ్యం, సోమరౌతు బ్రహ్మం,మూల్పూరు రమేష్,పోతురాజు, తాడికొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రక్కన టౌన్ హాల్ నందు వేగేశన ఫౌండేషన్ బాపట్ల శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని, గుంటూరు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ను వేగేశన ఫౌండేషన్ చైర్మన్,బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉచిత కంటి వైద్యశిబిరం మరియు కళ్ళ జోళ్ళు పంపిణీ కార్యక్రమం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా మీకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని వారి సహకారం తో మా వేగేశన ఫౌండేషన్ ద్వారా సుమారు 323 మంది రోగులు రాగ వారిలో 182మందికి



ఉచితంగా కంటి ఆపరేషన్ లకు ఎంపికైన వారందరికీ కంటి ఆపరేషన్ లు చేయించి అవసరమైన వారికీ కళ్ళజోళ్లు ఉచితం గా అందిస్తామన్నారు.జనవరి లో కంటి ఆపరేషన్ లు చేయించుకున్న 228 మందికి కళ్ళ జోళ్ళు ఉచితంగా పంపిణీ చేశారు.

# జన విజ్ఞాన వేదిక కార్యక్రమాల కరపత్రాలు ఆవిష్కరణ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఊరూరా జనవిజ్ఞానం, ప్రజాస్వా మ్య చైతన్యం, ఎన్నికల విజ్ఞానం పై విస్తృతంగా ప్రజలు చర్చించాలని ఊరూరా జన విజ్ఞానం, ఊరూరా ప్రజాస్వామ్య చైతన్యం వివిధ ప్రాంతాలలో నిర్వహించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాపట్ల సీనియర్ సిటీజన్స్ కార్యాలయంలో శనివారం కరపత్రాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు ప్రజాస్వామ్య, లౌకిక విధానం, సమసమాజం స్థాపనకై అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేటి ప్రజాస్వామ్యానికి పంచ ప్రమాదాలైన ధనం, కులం, మతం, మద్యం, నేరస్థ రాజకీయాలు ప్రభావితం చేస్తున్నాయని కోట అన్నారు. ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకుని మంచి ప్రభుత్వాలను ఎన్నుకోవాలని, పంచ ప్రమాదాల నుండి



ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొని భారత రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి జీవి బ్రహ్మం అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు,కె.శ్రీహరిరావు, జీవి సుబ్రహ్మణ్యం ,ఆరెఎన్ వర్మ, కె రత్నరాజు, దగ్గుమల్లి సుభాషణరావు, సూర్య నారాయణ గుప్త, కోట సుబ్బారావు, బియల్ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## కరేడు చెరువులో అక్రమ తవ్వకాలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు చెరువులో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. సముద్ర తీర ప్రాంతంలోని చెరువు అంతా ఇసుక మయం. దీంతో పరిసర ప్రాంతాల్లోని అన్ని రకాల నిర్మాణాలకు చెరువు లోని ఇసుకను అక్రమంగా కొల్లగొడుతున్నారు.గత10 ఏళ్లుగా ఇదే పరిస్థితి. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అక్రమ ఇసుక తవ్వకాలు ఆగడం లేదు. ఇప్పుడు రెండు రోజులుగా ఇసుక అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. సముద్ర తీరంలో నిర్మిస్తున్న ఆక్వా కంపెనీల పనుల కోసం కరేడు చెరువులో జె.సి.బిలతో ఇసుక తవ్వుతు న్నారు.ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. కరేడు పంచాయతీలోని మర్రిచెట్టు గిరిజన సంఘం సమీపంలో ఈ అక్రమ తవ్వ కాలు జరుగుతున్నాయి. రైతులు ఫిర్యాదులు చేసినప్ప టికీ ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించు కోవడం లేదు. ఇరిగేషన్ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి ముడుపులు మింగి జూనియర్ అధికారులను అటువైపు వెళ్ళకుండా కట్టడి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## దేవాదాయ శాఖ మంత్రి వ్యవహరిస్తున్న తీరు విడ్డూరం

**- తాతా సాయిబాబు ఆరోపణ**

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల అనంతపురం జిల్లా పర్యటనలో జరిగిన బహిరంగ సభలో సర్వీస్ ఇనాం భూములు పేద రైతులకు చెందు తాయని ప్రకటన చేయడం హర్షి ంచదగ్గ విషయమని,అయితే అందుకు భిన్నంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వ్యవహరిస్తున్న తీరు చాలా విడ్డూరంగా ఉందని జనతాదళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ నాయకులు తాతా సాయిబాబు తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్వీస్ ఈ నామ్ భూములు పేద రైతులకు చెల్లుతాయని ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ దీనివలన పేద రైతులకు సర్వహక్కులు వస్తాయని చెబుతూ ఉంటే దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ధార్మిక భూమి చెల్లదని ప్రకటన చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.కొన్ని వేల సంవత్సరాల క్రితం ధార్మిక విధానం నడుస్తూ వస్తూ ఉంటే దేవుడు ఆస్తులపై కాకుండా బ్రాహ్మణులకు ఇచ్చిన ఆస్తులపై పెత్తనం చేస్తూ భారతదేశంలో అనేక డిపార్ట్మెంట్లు ఉన్నాయని,తప్పు చేసిన వారికి శిక్ష ఉంటుందని అన్నారు.పేద రైతులను ఎన్ కౌంటర్ చేయా లనే ఉద్దేశం లో రాష్ట్ర మంత్రి చూస్తున్నాడని సాయిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.దేవుడికి ఉపయోగపడని,మానవజాతికి ఉపయోగపడని,పేద రైతులను హత్యలు చేసేందుకే దేవాదాయ శాఖ ఉందని ఆయనఅభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ కార్మికుల కోసం ఏఐటీయూసీ పోరాటం

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం నందు సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టోలో పెడుతుందో వారికే మా మద్దతు అని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంక్షేమ బోర్డులో కార్మికులు నిర్మిస్తున్న నిర్మాణానికి సెజ్ రూపేనా వసూలు చేసిన ఒక్క శాతం చొప్పున సంక్షేమ బోర్డుకు జమ చేయడం జరిగింది.సంక్షేమ బోర్డులో జమ చేసిన డబ్బులని గత ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయల్ని వాళ్ల సంక్షేమానికి ఉపయోగించారు. తిరిగి చెల్లించలేదు కనుక 2019లో ఆ ప్రభుత్వం ఇంటికి పంపడం జరిగింది. తిరిగి నూతన ప్రభుత్వం



ఏర్పడి ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో సంక్షేమ బోర్డులో ఉన్నటువంటి నిబంధనలను ఏ ఒక్కటి కూడా అమలు చెయ్యకపోగా సుమారు 16000 కోట్ల రూపాయల్ని వైయస్సార్ ప్రభుత్వం వాడుకోవటం జరిగింది.ఈ సంక్షేమ బోర్డులో కార్మికుల యొక్క సంక్షేమ కొరకు దాదాపు కార్మికుని పిల్ల పెళ్ళికి, చదువులకు, కాన్పులకు, కాలం చెల్లిన వారికి, ఇతర అవసరాల నిమిత్తం సంక్షేమ బోర్డు నుంచి ప్రభుత్వం కార్మికునికి అందించడం జరుగుతుంది. అలా అందించకపోగా 3500 క్లైయిమ్ లు పరిష్కరించకపోగా కార్మికుని సంక్షేమ బోర్డులో దాచిపెట్టుకున్నటువంటి నిధి మొత్తం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పప్పు, బెల్లం లాగా పంచడం జరిగింది. దీనివలన కార్మికుడు కార్మికుల యొక్క అవసరాలు తీర్చలేక ఆత్మ హత్యలు చేసుకున్న సంఘటన కూడా వందల్లో ఉన్నాయి కావున ఈ సంక్షేమ బోర్డు ని తిరిగి పునరుద్ధరించి 35 వేల క్లైయిమ్ లను పరిష్కరించి ఆదుకున్న పార్టీలకే ఓటు వేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున ఏఐటీయూసీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్, సీనియర్ నాయకులు కంచర్ల యేసురత్నం, పల్లప్రోలు ఫణీంద్ర కుమార్, నల్లమోతు సతీష్, పొన్నగంటి శ్రీనివాసరావు, కే శాంసన్, కాటూరి రాముడు, కోకి దేవేందర్ రెడ్డి, పాటిబండ్ల నరసింహారావు, పమిడి బోయిన గోపి, యువజన నాయకుడు మామిడిబత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..



**మొదటి పేజీ తరువాయి** ముఖ్య నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం ఏడుగుండ్లపాడులోని శ్రీహర్షిణీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవి కుమార్ పలు విషయాలు మాట్లాడారు. గత 30 సంవత్సరాల నుండి శ్రీ హర్షిణీ విద్యా సంస్థల ద్వారా జిల్లాలో పేరు ప్రఖ్యాతలు పొందాను. రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తితో సంవత్సరన్నర క్రితమే జిల్లా నేతల సహకారంతో చంద్రబాబు నాయుడిని కలిసి వివరించారు. అప్పటి నుండి తెలుగు దేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉన్నాను. దర్శి నియోజకర్గంలో తనదైన శైలిలో పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేస్తూ వచ్చాను. మహానాడు, నారా లోకేష్, భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషించాను. ఈ క్రమంలో తనపై నమ్మకంతో దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దర్శిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. దర్శి అసెంబ్లీ అభ్యర్థి నేనైనా, లేదా కూటమిలో ఇంకెవ్వరైనా వచ్చినా అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. దర్శిని గెలిపించుకొని చంద్రబాబు నాయుడికి గిఫ్ట్‌గా ఇస్తామని తెలిపారు. రెండు రోజుల్లో దర్శి నియోజకవర్గంలో ఇంటింటికి పర్యటిస్తామని తెలిపారు. మండల నాయకులు, గ్రామ నాయకులను సమన్వయం చేసుకుంటూ దర్శిలో టిడిపి జెండా రెపరెపలాడేలా శ్రమిస్తామన్నారు. రాష్ట్రానికి రాజధాని, పోలవరం పూర్తి కావాలన్నా, ఏపికి పరిశ్రమలు రావాలన్నా, రాష్ట్ర అభివృద్ధి, ప్రజలు సంక్షేమం పొందాలన్ని టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ప్రజలు కూడా రానున్న ఎన్నికల్లో సైకో ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముందుగా శ్రీహర్షిణీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, వివిధ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, దర్శి నియోజకవర్గ నాయకులు ఆయన్ను మర్యాదపూర్వంకగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏపీలో మూడు పార్టీల పొత్తు శుభపరిణామం

## కూటమి నాయకత్వం ఏపీ పురోభివృద్ధికి అవసరం

## బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏపీలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల పొత్తు కుదరడం శుభపరిణామమని ఏపీబీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామ చంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తు కుదరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిజెపి టిడిపి కూటమి ఏపీ పురోభి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహ దారులు వేయడంతోపాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మరియు విశాఖ రైల్వే జోన్ ప్రాజెక్టుకు బిజెపి ప్రభుత్వం సహాయం మరువలేనిది అన్నారు.. ఇటువంటి తరుణంలో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన టిడిపి, జనసేన కలిసి బిజెపితో పొత్తు పెట్టుకోవడం రాష్ట్రానికి మరింత ఉపయో గకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుం దని, ప్రజల కష్టాలు తీరుతాయని ఏలూరి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తంచేశారు.

# శివనామస్మరణతో పోటెత్తిన భక్తజన సందోహం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శాక్తేయ యుగాలు నుండి త్రిపురాంతకంలో స్వయం భుగా వెలసిన శ్రీ త్రిపురాంబ త్రిపురాంతకేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్స వాలు కిక్కిరిసిన జనంతో స్వామివారిని దర్శించ వచ్చిన భక్తజనులు శివనామస్మ రణతో మహాశివరాత్రి వైభవంగా జరిగింది. సందర్భంగా త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు పాలక మండలి సభ్యులు కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డి దేవస్థానం సిబ్బంది స్వామిని దర్శించ వచ్చినభక్తులకు సక్రమంగా ఏర్పాట్లు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డిప్యూటీ డిఎం అండ్. హెచ్ ఓ డాక్టర్ ఎం శ్రీనివాసరావు స్థానిక వైద్యాధికారులు నాగేశ్వరావు నాయక్ భాస్కర్ రెడ్డి లు వైద్య సిబ్బంది వచ్చిన భక్తులకు అవసరమైన మందులను చేశారు. ఈ మహోత్సవాలను తిలకించవలసిన భక్తులకు పలు సాంస్కృతి కార్యక్రమాలు కోలాటములు స్వామివారి కీర్తనలతో కూడిన పాటకచేర్లు మండలంలోని కొందరు భక్తులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలన్నింటి పైన జిల్లా పోలీస్ ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఒకరోజు ముందుగా మహాశివరాత్రి మహోత్సవాలకు వచ్చే భక్తులకు కలగకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిం చేందుకు సూచనలు ఇచ్చి ఆయన ఆదేశాలతో పోలీస్ పోస్టులను ఏర్పాటు చేసి వాహనాల రద్దీ తగ్గించి పోలీస్ శాఖ సక్రమంగా పనిచేసేలా సూచనలు ఇచ్చి ఆయన ఆదేశించారు

# ‘సిద్ధం’ కు కూలీ రూ.750

**మొదటి పేజీ తరువాయి** నాయకులకు అప్పగించారు. వాలంటీర్లు ఉత్సాహంగా పని చేసేందుకు వారికి భారీగా గిఫ్టులు అందజేశారు. సిద్ధం సభకు వచ్చే వారికి భోజన వసతితో పాటు ప్రతి వ్యక్తికి రూ.750లు కూలీ ఇచ్చి బస్సులోకి ఎక్కించాలని నిర్ణయించారు.

**మహిళలు, విద్యాసంస్థలకు తప్పని తిప్పలు**

సిద్ధం సభకు ప్రజల నుంచి పెద్దగా ఆసక్తి కనిపించకపోతుండటంతో ఎలాగైనా ప్రజలను తరలించాలని మహిళలను లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోకి డ్వాక్రా సంఘాల్లో ఉండే మహిళలు, పట్టణ ప్రాంతంలోని మెప్మాలోని మహిళలు కచ్చితంగా సిద్ధం సభకు హాజరు కావాలని వారికి వాహనంలోనే గ్రూపుల వారీగా హాజరు వేస్తామని రాని వారికి రుణాలు కష్టమని బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే మహిళలను సమీకరించేందుకు సిద్ధం సభ కోసం లీడర్లను నియమించి వారు పర్యవేక్షించేలా ఒత్తిళ్లు తీసుకొస్తున్నారు. మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థల స్కూల్ బస్సులను సిద్ధం సభ కోసం ఏర్పాటు చేస్తున్నారు. దీని వలన తమకు నష్ట వాటిల్లుతుందని స్కూల్ నిర్వహకులు తెలిపినా విద్యాశాఖ అధికారులు, ఆర్‌టిఓ అధికారులతో ఒత్తిళ్లు తీసుకురావడం, స్థానిక నేతలు బెదిరింపులు చేసైనా సభకు వాహనాలు ఏర్పాటు చేయిస్తున్నారు.

**సచివాలయం ముందే వాలంటీర్లకు తాయిలాలు**

తర్లుపాడులోని సచివాలయం గేటు ముందు వాలంటీర్లకు పంపిణీ చేసే తాయిలాలు బహిరంగంగా ఉంచడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక్కొక్క వాలంటీర్‌కు రూ.6 వేలు విలువ చేసే గిఫ్టు పంపిణీకి సిద్ధం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు వైసిపి నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారు. ఈ క్రమంలో వాలంటీర్లకు రెండోసారి తాయిలాలు పంపిణీ చేస్తున్నారు. 20 రోజుల క్రితం ఒక్కొక్క వాలంటీర్లకు ఐదు వేలు నగదు, స్వీట్ బాక్స్ అందజేయగా శనివారం మండలంలోని వాలంటీర్లకు మరొకసారి తాయిలాలు పంపిణీ చేస్తున్నారు. తర్లుపాడు సచివాలయం వద్ద తర్లుపాడులోని 29 వాలంటీర్లకు రూ.6 వేలు విలువ గల స్టీల్ వాటర్ బాటిల్, స్టీల్ హాట్ బాక్స్ కిట్, టీ గ్లాస్ కప్ కిట్ నాలుగు రకాల వస్తువులను ఒక సంచిలో పెట్టి వైసిపీ నాయకుడు అందజేశారు. మండలంలోని వాలంటీర్లు మొత్తానికి ఇలా పంపిణీ చేశారు. పంపిణీ చేసిన గిఫ్ట్ బాక్స్‌లపై మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఒంగోలు వైకాపా పార్లమెంట్ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫొటో స్టిక్కర్స్ అంటించిన బాక్స్ లను పంపిణీ చేశారు. ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం సహకరించాలని కోరినట్లు తెలుస్తుంది. శనివారం సెలవు దినం కావడంతో సచివాలయం ఉద్యోగులు ఎవరూ లేరు. గత పదిరోజుల క్రితం మండలంలోని 10 సచివాలయాల ఉద్యోగస్థులందరికి ఒక వైసిపి నాయకుడు సచివాలయలకు వెళ్లి స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేశారు. మండలంలోని దాదాపు 200 వందల మందికి తాయిలాలు పంపిణీ చేసినట్లు సమాచారం. అలాగే సిద్ధం సభకు ఓటర్లను తరలిచడంలో వైసిపి నాయకులు వాలేంటర్‌ల ద్వారా ప్రజలపై ఒత్తిడి తీసుకువచ్చి వారిని సభకు తరలించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సభకు వచ్చే వారికి భోజనాలతో పాటు మద్యం, డబ్బులు అందిస్తామని ఆశ చూపుతున్నారు.

**తాయిలాలు రోడ్డుపైనే పంపకాలు**

బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద జరుగు వైకాపా సిద్ధం సభకు ప్రజలను తరలించేందుకు వాలంటీర్‌లకు ఇప్పటికే ఐదు వేలు నగదుతో పాటు కుక్కర్, ఫ్యాన్, స్వీట్ బాక్స్‌లను నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల వాలంటీర్‌లకు పంపిణీ చేయడం జరిగింది. కొన్ని చోట్ల రోడ్లపైనే వాలంటీర్లకు నగదు పంపిణీ చేసి ప్రజలను సమావేశానికి తరలించే బాధ్యత వాలంటీర్ లకు అప్పజెప్పారు. సభకు వచ్చే వారికి క్వాటర్, వాటర్ బాటిల్, బిర్యాని ప్యాకెట్‌తో కొంత నగదు ఇవ్వనున్నారు.

# బాలినేని నీకు బుర్రుందా?!



**మొదటి పేజీ తరువాయి** మార్చుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న ఇళ్ళ పట్టాల విషయంలో కోర్టుకి వెళ్లింది మీ పార్టీ వ్యక్తేనని స్పష్టం చేశారు. నిరుపేదలకు ఇళ్ళు ఇస్తుంటే టిడిపి స్వాగతి స్తుంది తప్పా, అడ్డుపడే నీచ చరిత్ర మాది కాదన్నారు. యరజర్ల కొండ వద్ద ఇళ్ల స్థలాలు నుండి ఇప్పుడు ఇస్తున్న ఇళ్ళ స్థలాల పంపిణీలో బాలినేని టిడిపిపై అబద్దాలు చెబుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు. బాలినేని మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. ప్రజలందరికి బాలినేని డ్రామాలు తెలుసు అని అన్నారు. జగనన్న ఇళ్ల పట్టాల విషయంలో ఎన్నో బోగస్ పట్టాలు ఉన్నాయన్నారు. అనర్హులకు ఇళ్ళ స్థలాలు కేటాయిం చారు. ఒక వీఆర్వో భార్యకు ఇంటి స్థలం ఉందని, ఉద్యోగి బార్యకు స్థలం ఎలా వస్తుందని ప్రశ్నించారు. అలాగే కరెంట్ బిల్లు ఉన్నా వారిని, ఆస్తులు ఉన్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. మీ అవినీతిని ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ జగనన్న ఇళ్ళస్థల పట్టాల్లో చాలా బోగస్ పట్టాలు ఉన్నా యని, వాటిపై చర్చించుందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. అసలైన నిరు పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే తాము స్వాగతిస్తామని అన్నారు. కాని వైసీపి నేతల కనుసన్నల్లో అనర్హులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. మీ డ్రామాలు, నాటకాలకు ప్రజలు తెరదించే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జడా బాలనాగేంద్రం ఉన్నారు.

# నేడు జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

## – పలు గ్రామాల్లో జెండాలు ఆవిష్కరణలు

## – మీడియాతో జనసేన మండల అధ్యక్షులు భూపతి మురళీ మోహన్



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నాగులుప్పలపాడు లో ఆదివారం జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించనున్నారు. శనివారం నాగులుప్పలపాడులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు భూపతి మురళీమోహన్ మాట్లాడుతూ బస్టాండ్ కూడలిలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్. రియాజ్, సంతనూతలపాడు సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వర్లు(బాబు), రాష్ట్ర కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, మహిళా నాయకురాలు రాయపాటి అరుణ, నియోజకవర్గ జనసేన,తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బి.ఎన్.విజయ్‌కుమార్‌లచే ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేయటం జరుగుతుందన్నారు. తదుపరి అమనబ్రోలు వినోదయరాయుని పాలెం, దాసరి వారి పాలెం, కనపర్తి గ్రామాల వరకు బైక్ లు, కార్లు ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు. ర్యాలీ చేపట్టిన ఆయా గ్రామాలలో జనసేనపార్టీ జెండాలను ఆవిష్కరించటం జరుగుతుందన్నారు.కావున తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూపతి మురళీ మోహన్ కోరారు.

# పొదిలి తాలూకా ఫోటోగ్రఫీ ఇన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి, కొనకనమిట్ల, మర్రి పూడి మండలాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పంచా యతీ ఆఫీస్ ఎదురుగా భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయ డం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబు , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు నూర్జహాన్ బేగం, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరావు తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై ఈ అన్నదాన కార్యక్రమంలో ఏర్పాటుచేసిన 75 కేజీల టమోటా రైస్,25 కేజీల ఫ్రూట్కేసరి, 1500 మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు అందజేసినారు అనంతరం అన్నా రాంబాబు మాట్లాడుతూ చాలా మంచి కార్యక్రమం చేస్తున్నారు,ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రావూరి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ రాయల్, మరియు యూనియన్ సభ్యులు కృష్ణ, ప్రసాదు, శ్రీనివాసరావు, సిలోన్, కోటేశ్వరరావు, మల్లి, వెంకటేశ్వర్లు, ప్రవీణు, వెంకటరావు జపానియా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చయ్య యాదవ్‌ను సన్మానించిన వైకాపా యువ నేతలు



త్రిపురాంతకం మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొండేపి నియోజకవర్గ పరిశీలకులుగా రాచగొర్ల వెంకట పిచ్చయ్య యాదవ్.ను రాష్ట్ర వైకాపా అధిష్టానం ఎంపిక చేయడం పట్ల త్రిపురాంతకం విద్యార్థి విభాగం అధ్యక్షులు దిరిశినాల గురువారెడ్డి. ఆళ్ళ నాసరు రెడ్డిలు పిచ్చి యాదవ్ ను శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ జిల్లా రాష్ట్ర పార్టీ అధిష్టాన వర్గం తనకు అప్పచెప్పిన బాధ్యతను తనవంతు కృషిగా పార్టీ విజయానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తన కు ఈ బాధ్యతలు అప్పజెప్పిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీకి యల్లమాటి సుధాకర్ రాజీనామా



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ యల్లమాటి సుధాకర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీప్రాథమిక సభ్య త్వానికి,పదవికి రాజీనామా చేశారు. శనివారం వేమూ రులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసిన పార్టీలో తనకు సరైన గుర్తింపులేకుండా వాడు కుని వదిలేశారని ఆయన ఆవేదన వ్యక్తం జేశారు.కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకయాలలో ప్రవేశించి, వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానం తరం,జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి రావడం జరిగిందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులకు గుర్తింపు లేకుం డా పోయిందన్నారు. ఇటు వంటి పరిణామాలలో తాను పార్టీలో కొనసాగటం సముచి తంగా ఉండదని భావించి, అందుకోసమే పార్టీ పదవికి,పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్న ట్టుపేర్కొన్నారు. తాను ఇక నుంచి స్వతంత్రంగా ఉంటానని తనకు సహకరించిన మిత్రులకు, శ్రేయోబి. లాషులకు ఈ సందర్భంగాసుధాకర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. మిత్రులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ తెలియజేస్తానన్నారు.

## గ్రామ సమస్యలు చక్కటి వేదిక రచ్చబండ



కర్లపాలెం, మేజర్న్యూస్: గ్రామ ప్రజలందరూ ఒక చోట కూర్చొని గ్రామ సమస్యలు పరిష్కరించుకోవడానికి రచ్చ బండ చక్కటి వేదికగా ఉపయోగపడుతుందని తెలుగు దేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. కర్లపాలెం మండలం పెదపులుగువారి పాలెం గ్రామం చిలకల కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోమట్ల బాలి రెడ్డి , కోమట్ల లక్ష్మారెడ్డి గార్ల సహకారం తో ఏర్పాటు చేసిన రచ్చబండను ప్రారంభించిన టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎం ఎల్ ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ సాంబశివ రెడ్డి, కె కృష్ణ చలపతి రెడ్డి, పి గోపి రెడ్డి, ఎ వెంకట రెడ్డి, పి సముద్రాలు రెడ్డి, ఎ రాజశేఖర్ రెడ్డి, వి శివ రెడ్డి, పి రామ కృష్ణ రెడ్డి, కె రామాంజనేయులు రెడ్డి, పిట్ల వేణుగోపాల్ రెడ్డి, నక్కల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో కొత్త ఓటరు నమోదు



కర్లపాలెం, మేజర్న్యూస్: ఫస్ట్ ఓటు ఫర్ సీబీఎన్ క్యాంపెయన్ కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి నరేంద్రవర్మ ఆదేశాల మేరకు కర్లపాలెం పంచాయతీ లో న్యూ ఓటరు ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని శనివారం టీడీపీ బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం రెండు చంద్రబాబుతోనే సాధ్యమని తెలిపారు.కర్లపాలెం పంచాయతీ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి నరేంద్ర వర్మతోనే సాధ్యమని ఆయన గెలుపుకు శక్తి సామర్థ్యాలతో పనిచేసి గెలిపించుకొం టామన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి,మస్తాన్ బి కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి ,కంచాల నాగిరెడ్డి ,పఠాన్ కరిముల్లా ఖాన్ ,సయ్యద్ రఫి ,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం సభను విజయవంతం చేయాలి: వైసీపీ ఇన్చార్జ్ దద్దాల



కనిగిరి, మేజర్న్యూస్: అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన సిద్ధం సభకు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధులు తరలి రావాలని కనిగిరి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ దద్దాల నారాయణ కోరారు. శనివారం కనిగిరి వైసీపీ కార్యాలయంలో సిద్ధం సభ సన్నాహక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అందరూ ఐకమత్యంగా 300 బస్సుల్లో 15 వేల మందికి పైగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిద్ధం సభకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జపన్య, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కటికల వెంకటరత్నం, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పఠాన్ ఖాజా మోహిద్దీన్ (ఖాజా) తెలుగుదేశంలోకి చేరిక



కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం ముస్లిం నాయకులు ఖాజామోహిద్దీన్ ( ఖాజా ) ఈ రోజు నరేంద్ర వర్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు.పార్టీ కండువా కప్పి ఖాజాను సాధారణంగా ఆహ్వానం పలికారు.గత కొన్ని రోజులుగా కర్లపాలెం మండలం లో వైసిపి పార్టీలోని కీలకమైన నేతలు ఒక్కొక్కరుగా తెలుగుదేశం పార్టీలో కి చేరుతున్నారు.ఖాజా అందరి వాడని మైనారిటీలలో మంచి పట్టు ఉన్న యువ నాయకుడని గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి తెలిపారు. ఖాజా ఇప్పటికే జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తమ అనుచరులతో చేరరన్నారు.వైసీపీ నుంచి టీడీపీలోకి చేరడంతో కర్లపాలెం మండల నాయకులలో మంచి జోష్ ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ ,సయ్యద్ రఫి ,కరిముల్లా ఖాన్ పాల్గొన్నారు.

## శివాలయంలో వైభవంగా కళ్యాణ మహోత్సవం



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రమైన సి.ఎస్.పురం శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కళశారాధన హోమపూజలను దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గ్రంధి హేమసుందరం దంపతులు పలువురు ఉభయ దాతలు నిర్వహించారు. అదేవిధంగా కామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామిలకు పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం అలంకరణ చేసి పూజలను నిర్వహించగా భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం తరపున ప్రసాదాలు పంపిణీచేశారు.సాయంత్రం ప్రత్యేకంగా అలంకరణ చేసిన దేవతామూర్తులను పీఠంపై నెలకొల్పి వేదపండితుల మంత్రాల మధ్య ఉభయదాతలు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న ఉగ్ర నరసింహారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ దేవస్థానం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక కాకతీయ కమ్మఅన్నదాన సత్రంవద్ద టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి అనంతరం దేవస్థానం చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకుల వేదమంత్రాల మధ్య ట్రస్టుబోర్డు చైర్మన్, ఇఓ ఉగ్రను, ఇతర ప్రముఖులను దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్ర వెంట మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కమణీయంగా గంగాధరుని కళ్యాణం



తర్లుపాడు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత నిలకంటేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త నేరెళ్ల కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం శివపార్వతులకు కళ్యాణం నిర్వహించారు, ఆలయ అర్చకులు ఆర్ఎస్ శర్మ వేదమంత్రోచ్చరణ నడుమ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు,శివార్చనలో అభిషేకం ముఖ్యమైనది. గంగ జలరూపమైనది. జలం పంచభూతాలలోను, శివుని అష్టమూర్తులలోను ఒకటి. "అప ఏవ ససర్జాదౌ" అన్న ప్రమాణాన్ని బట్టి బ్రహ్మ మొదట జలాగ్నే సృష్టించాడు. ప్రాణులన్నింటికీ ప్రాణాధారం నీరే. మంత్రంపుష్పంలోని " యోపా మాయతనంవేద " ఇత్యాది మంత్రాలలో నీటి ప్రాముఖ్యం విశదీకరించబడివున్నది. అందుచేత శివపూజలలో జలాభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఏర్పడింది. భగవంతున్ని 16 ఉపచారాలతో పూజిస్తారు. అందులో ఇతర ఉపచారాలకంటే జలాభిషేక రూపమైన స్నానమనే ఉపచారమే ప్రధానమైనదిఅని కళ్యాణం కు విచ్చేసిన భక్తులకు ప్రవచనం ఇచ్చారు అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య అధ్యక్షులు కశెట్టి జగన్ బాబు, వీరభద్ర స్వామి ట్రస్ట్ ఛైర్మెన్ నేరెళ్ల సాంబ,వేణుగోపాల స్వామి ధర్మకర్తజవ్వాజి విజయభాస్కర రావు,పెరుమాళ్ళ కోటిమోహన్, కొలగట్ల నారాయణ రెడ్డి, బేడుధూరి పుల్లయ్య, నేరెళ్ల కార్తీక్, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు



ఉలవపాడు, మేజర్న్యూస్: నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి సహకారంతో 'మీ కోసం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న నారి శక్తి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కరేడు కస్తూర్భగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీలకు శనివారం పరుగు పందెం పోటీ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ కిలారి సింధు మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటే ఆ కుటుం బాలు శక్తివంతంగా బాగుంటాయని, శక్తివంతమైన సమాజం ఏర్పడుతుందని, మహిళలు ఫిట్నెస్ కలిగి ఉండాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న నారీ శక్తి అనే అంశాన్ని అవగాహన చేసుకుని విద్యార్థి దశ నుంచే దృఢంగా ఉండడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ బాబ్జి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భైరవకోన దేవస్థానం ఆదాయం రూ.3,20,641లు



సి.యస్.పురం, మేజర్న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా ఆదాయం 3,20,641 రూపాయలు వచ్చినట్లు ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్ధురమణారెడ్డి,ఇఓ నర్రానారాయణరెడ్డి తెలిపారు. శనివారం దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారి సుబ్బారావు సమక్షంలో చైర్మన్, ఇఓ పర్యవేక్షణలో హుండి లెక్కింపు చేపట్టారు. ఈసందర్భంగా ప్రధాన హుండీల ద్వారా 2,03,056 దర్శనం టికెట్లు ద్వారా 1,17,585 రూపాయలు కలిపి మొత్తం 3,20,641 రూపాయలు వచ్చినట్లు చైర్మ న్ ఇఓ తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్మ న్ సిద్ధురమణారెడ్డి వెంకటరెడ్డి,ఇఓ నారాయణరెడ్డి,ట్రస్టుబోర్డు మెంబర్ గం ధం వెంకటాద్రి, బి.వి.సుబ్బారెడ్డి, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## మారంకు ఘన సత్కారం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజ కవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మరియు మాజీ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డిని శనివారం జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మండలంలోని మైనంపాడు ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానం లో జరుగుచున్న రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా హాకీ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో వెంకా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హాకీ అసోసియేషన్ వారు వెంకారెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో హాకీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ చాణిక్య రాజు, ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ సెక్రెటరీ ఏ. సుంద రరామిరెడ్డి, సెక్రటరీ పి.రవికుమార్, స్టేట్ సెక్రటరీ హర్షవర్ధన్, స్టేట్ ట్రెజరర్ థామస్ పీటర్, మైనంపాడు హాల్ క్లబ్ చైర్మన్ గొడుగు. మస్తాన్ రావు, ట్రెజరర్ ఆకుల. బ్రహ్మయ్య,, సెక్రటరీ గొడుగు. కాలేశా, సుధీర్, హాకీ టోర్నమెంట్ కోఆర్డినేటర్ రవి, హాకీ అసోసియేషన్ నంబర్స్ మాధవరావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## కూడలి సంగమేశ్వర దేవస్థానంలో దద్దాల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజు పాలెం గ్రామంలో వెలసిన కూడలి సంగమేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ పందిళ్ళ నాగమణి ఎల్లయ్య ఆధ్వర్యంలో దద్దాల, ఇతర నాయకులకు ఘనస్వాగతం పలికి అనంతరం దేవస్థానంలో స్వామివారిని దర్శించు కుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనం తరం స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో దద్దాల వెంట డిసిసిబి చైర్మన్ వైయం ప్రసా దరెడ్డి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎం పిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ పందిళ్ళ నాగమణి ఎల్లయ్య, ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు స్థానికులు ఉన్నారు.

## రంగనాయక స్వామి ఆలయంలో రాఘవరెడ్డి ప్రత్యేక పూజలు



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జేపీ చెరువు గ్రామ సమీపంలో గల నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ పూజారులు ఆయన చేత పూజలు చేయించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయనతోపాటు మండల మాజీ జడ్పిటిసి సభ్యుడు కుప్ప రంగనాయకులు, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, చినగానిపల్లి సర్పంచ్ పగడాల రమేష్, మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, అనుములపల్లి సర్పంచ్ శిరిగిరి రమేష్, రంగ సాయి అనుచరులు రంగస్వామి రెడ్డి పాల్గొన్నారు.

# నా మొదటి ఓటు అలియన్స్ కు గోడ పత్రిక ఆవిష్కరించిన అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నిరుద్యోగం రోజు రోజుకు పెరిగిపోతుందని దానికి కారణం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. శనివారం స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నూతన ఓటర్ ల అవగాహన కార్యక్రమంలో నా మొదటి ఓటు అలయన్స్ కు అనే గోడ పత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థి చదువు పూర్తి అయిన తర్వాత ఇక్కడ అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస పోవాల్సిన దుస్థితికి జగన్ రెడ్డి తీసుకు వచ్చారని ఇలాంటి నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రిని ఇంటికి పంపేందుకు యువత కంకణం కట్టుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని




అప్పులు ఊబిలోకి నెట్టి ఇప్పటికే 11 లక్షల కోట్లు రాష్ట్ర ప్రజల పైన భారం పడిందని ఎక్కడ అభివృద్ధికి నోచుకోని రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్ లో చూస్తున్నామని గతంలో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన పనులను ఎక్కడ చంద్రబాబునాయుడు కు పేరు వస్తుందోనని వాటిని నిలిపివేసిన ఘనుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. రానున్న తరాల వారి పై కూడా అప్పులు చేసిన ఘనుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి అన్నారు ఇలాంటి వ్యక్తుల వల్ల రాష్ట్రం అధోగతి పాలవటం తప్ప అభివృద్ధి చెందదని అతను అతని వద్ద ఉన్న కొంతమంది అనుచరులు సంపాదనే సరిపోతుందని రాష్ట్రాన్ని పట్టించుకోవడం మర్చిపోయారని ఎద్దేవ చేశారు ఏమి సాధించారని సిద్ధం సభలు ఏర్పాటు చేస్తున్నారని ఈ సభల ద్వారా ప్రజలకు మాయమాటలు చెప్పడానికే పని చేస్తుందని ఈసారి జగన్ చెప్పే మాయ మాటలు రాష్ట్ర ప్రజల నమ్మరు అన్న సంగతి జగన్ గుర్తుతెరగాలని సూచించారు.

# యువ ఓటర్లలో నూతన ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన ఓటర్ల అవగాహన కార్యక్రమంలో యువతలో స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నూతన ఉత్సాహాన్ని నింపారు ఆవరణలోకి రాగానే యువత ఒక్కసారిగా నినాదాలతో హోరెత్తించారు ప్రతి యువతను ఎమ్మెల్యే పలకరిస్తూ అభివాదం చేస్తూ వారికి సెల్ఫీ లిస్తూ వారిలో ఆనందాన్ని నింపారు. యువత రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని దానికి అనుగుణంగా చైతన్యం కలిగి న నాయకులను ఎన్నుకోవాలని వేసే ప్రతి ఓటును అభివృద్ధిని కాంక్షించి వేయాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ యువతకు సూచించారు అనంతరం యువతతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారి యొక్క ఆలోచనలను ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చి వారిని సంతృప్తి పరిచారు రేపల్లె నియోజకవర్గంలో 19 వేల మంది నూతన ఓటర్లు ఉన్నారని వీరంతా అలయన్స్ కు మద్దతు పలికి తన విజయానికి దోహదపడాలని తద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు అదేవిధంగా



టెక్నికల్ కళాశాలలో కూడా రానున్న ప్రభుత్వంలో ఏర్పాటు చేస్తామని ఉన్నత చదువుల కోసం ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు వెళ్లకుండా నియోజకవర్గంలోనే అవసరమైన హక్కులతో కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అంతేకాకుండా స్కిల్ డెవలప్మెంట్ ద్వారా విద్యార్థులు ఉద్యోగాలు పొందుకనేందుకు ప్రణాళిక లను సిద్ధం చేసి చదువు పూర్తయిన ప్రతి విద్యార్థి ఏదో ఒక కంపెనీలో ఉద్యోగ సాధించగల తద్వారా కుటుంబాలకు అండగా నిలుచులాగున కృషి చేస్తానని ఎమ్మెల్యే అనగాని తెలిపారు

# బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ ద్వారానే రాష్ట్ర ప్రజలకు మేలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ప్రజలకు రానున్న ఎన్నికలలో ఇస్తున్న హామీలైనటువంటి బాబు షూరిటీ. భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా ఆరు పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలకు మేలు కలిగేలా చేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు కే.విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ సూరారెడ్డిపాలెం గ్రామస్తులకు తెలిపారు. మండలంలోని సూర్యారెడ్డి పాలెం గ్రామంలో శనివారం రాత్రి బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటికి తిరిగి గ్రామస్తులకు బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీకు సంబంధించిన ఆరు పథకాలు గురించి వివరించారు. ఈ పథకాలు ద్వారానే రాష్ట్ర ప్రజలకు మేలు చేకూరి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలుపొందుకోవాలంటే రానున్న ఎన్నికలలో



చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో బాదుడే బాదుడే కార్యక్రమం ద్వారా ప్రజల మీద భారం మోపారని తెలిపారు. వైకాపా ప్రభుత్వానికి స్వస్తిపల్లికి రానున్న ఎన్నికలలో కొండేపి ఎమ్మెల్యేగా డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామిని గెలిపించుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొలకలపల్లి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం సభను జయ ప్రదం చేయండి: బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పార్టీ ఆఫీస్‌లో పోలింగ్ బూత్ అధ్యక్షులు,పార్టీ నాయకులతో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో బూత్ కన్వీనర్లు సిద్దంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వేంకటేశ్వర రెడ్డీ, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీపీలు పో శం మధుసూదన్ రెడ్డి, కోట రామిరెడ్డి, జీ.మోషే, వైసిపి రాష్ట్రా సంయుక్త కార్యదర్శి ఐ.వి.సుబ్బా రెడ్డీ, సర్పంచ్‌లు మారం ఇంద్ర సేనా రెడ్డీ, మందా శాంసన్ వలి, సుబ్బారావు, పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి, సొసైటి అధ్యక్షులు యాడిక యల మందా రెడ్డి, కే. జయ రామి రెడ్డీ, మాజీ చైర్మన్



కటకంశెట్టి శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు పి.దేవదానం, సొసైటీ డైరెక్టర్ గుజ్జుల యోగిరెడ్డి, తిరుపతి రెడ్డి, గోపీరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, వై.కాశీరెడ్డీ, కోట వెంకట రామీరెడ్డీ, బాపీరెడ్డీ నాగిరెడ్డి, గొపు శ్రీనివాస్ రెడ్డి, వై.మధు, పులి రమణ రెడ్డి, పలు గ్రామాల నుంచి వచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగస్టేస్వరకి పూజలు చేసిన బూచేపల్లి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శివరాంపురంలో గొల్లమ్మ బావి గుడి గంగ పార్వతి దేవి సమేత శ్రీ అగస్తేశ్వర స్వామి వారికి దర్శి నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి స్వామివారికి పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆలయ కమిటీ చైర్మన్ ఘన స్వాగతం పలికారు. అర్చక స్వామి మామిళ్ళపల్లి ఆంజనేయులు శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మండల సచివాలయం కన్వీనర్ వై.శ్రీనివాస్ రెడ్డి, పార్టి కన్వీనర్ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, రామిరెడ్డి జెడ్పిటిసి మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వేంకటేశ్వర రెడ్డీ, కమిటీ చైర్మన్ శీలం వెంకటరెడ్డి, అలోకం హరిబాబు, బ్రహ్మయ్య, వేణు, మారం ఇంద్ర సేనా రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సవమూర్తుల గ్రామోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ కంచి కామాక్షి సమేత బాలకోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారల ఉత్సవ విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా శని వారం అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామో త్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ విగ్రహ దాతలు తిరువీధుల లక్ష్మీనరసింహ సీతారావమ్మల కనిష్ట కుమారుడు వీరమోహన రావు-పద్మావతి దంపతులు పాల్గొన్నారు. ఉత్సవ మూర్తుల కు పూజా కార్యక్రమాలలో తిరువీధుల పవన్ కుమార్-శ్రీదివ్య, మరి యు తిరువీదుల లక్ష్మీనాద్ లు పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలను ఇనమన మెళ్ళురి శ్రీరామచంద్రశర్మ, ఆలయ అర్చకులు వెల్లటూరు సువర్ణాచారి జరిపించారు.ఈ సందర్భంగా ఆదివారం దేవస్థాన ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## ఆదరించండి... అభివృద్ధి చేస్తా

- బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: ఆదరించి తనకు మద్దతు తెలిపి గెలిపిస్తే నియోజకవర్గంను అభివృద్ధి చేస్తానని మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. దర్శి 9వ వార్డులో శనివారం శివ ప్రసాద్ రెడ్డి, జడ్పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న తోనే అభివృద్ధి సాధ్యం అని, సంక్షేమ, అభివృద్ధి పనులు జరగాలన్న జగనే ముఖ్యమంత్రి గా ఉండాలని కోరారు. ఛైర్ పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి కోసం జగనన్న అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలు ఋణ మాఫీ చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నిర్మమహేశ్వర స్వామి రథోత్సవం

- రథంపై పురవీధుల్లో విహరించిన ఆదిదంపతులు
- శివనామ స్మరణతో మారుమ్రోగిన పొదిలి
- రథోత్సవంలో పోటెత్తిన భక్తజనం
- డిఎస్పీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

పొదిలి,మేజర్ న్యూస్: ఓం.. న మశ్శివాయ, హర హర మహాదేవ శంభో అంటూ భక్తుల జయ జయ ద్వానాల మద్య శ్రీనిర్మమహేశ్వర స్వామి వారి రథోత్సవం శనివారం అత్యంత వైభంగా జరిగింది.గిద్దలూరు శాసనసభ్యులు ,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, మాజీ ఎమ్మెల్యేకందుల నారాయణరెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్,శాశ్విత ఉభయదాతలు శామంతపూడి నాగేశ్వరరావు, లలిత కుమారి ,సామంతపూడి మణిఖంత,దుర్గా భవానీ,వైకాపా రాష్ట్రకార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్‌లు జి కోటేశ్వరీ శ్రీనివాస్,గుజ్జుల రమణారెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, తహసిల్దార్ భాగ్యలక్ష్మి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, మర్రిపూడి, కొనకనమిట్ల ఎంపిపిలు వాకా వెంకటరెడ్డి,మోరబోయిన మురళీ,మాజీ జడ్పిటిసి వి సాయి రాజేశ్వరరావు,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు, సిఐ మల్లికార్జునరావు, ఎస్ఐ జి కోటయ్యలను ఆలయకమిటీ





ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు, పాలకమండలి సభ్యులను మేళ తాళాలతో ఉరేగింపుగా ఆలయం వద్దకు తీసుకవచ్చారు. అంతకు ముందుగా ఉభయదాతలను ఊరేగింపుగా దేవాలయం వరకు తోడ్కొని వచ్చారు. గిద్దలూరుఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు,మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి,వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌లతో పాటు పలువురు నాయకులు నిర్మమహేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజలు అనంతరం రథం ముందు కుంభం పోసి ప్రత్యేక ఆహ్వానితులు కొబ్బరికాయలు కొట్టి రథోత్సవాన్ని లాంచనంగా ప్రారంభించారు. రథంపై నగరోత్సాహానికి వచ్చిన నిర్మమహేశ్వరుడికి భక్తులు గుమ్మడికాయలు, కొబ్బరి కాయలు సమర్పించి ,హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. నాగేశ్వరరావు రథంపై నుంచి చేస్తున్న సూచనలు, జాగ్రత్తలకు అనుగుణంగా భక్తులు రధాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు.హర హర మహాదేవ అంటూ భక్తులు చేసిన నినాదాలు పొదిలి పురవీధుల్లో మిన్నంటాయి.

దర్శిరోడ్డుకు రథం వచ్చే సరికి అక్కడ వేచి ఉన్న మహిళా భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని రధాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు.రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. డిఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పొదిలి,త్రిపురాంతకం సిఐలు మల్లికార్జునరావు,సుబ్బారావుల పర్యవేక్షణలో పొదిలి,కొనకనమిట్ల,తర్లుపాడు ఎస్ఐలు జి కోటయ్య, మాధవరావు,సుధాకర్ తమ సిబ్బందితో తగు సూచనలు సలహాలు ఇస్తూ రథోత్సవాన్ని శాంతియుతంగా,విజయవంతంగా జరిగేలా చూశారు. కార్యక్రమంలో ఇవో శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కందుల తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కొలగొట్ల అంజిరెడ్డి,గొలమారి నాగమణి,మునగాల వెంకటలక్ష్మి సుజాత,పులుకూరి నాగేశ్వరరావు, పావులూరి నాగమణి,గంజి సుబ్బారావు,వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,నగర పంచాయతీ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్‌బేగం,మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,క్లాస్‌వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్‌లు గుజ్జుల రమణారెడ్డి,జి కోటేశ్వరీ శ్రీనివాస్,మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, పొదిలి తాలూకా ఆర్ఎంపిల సంఘం మాజీ అధ్యక్షులు యర్రం వెంకటరెడ్డి,కొనకనమిట్ల ఎంపిపి మోరబోయిన మురళి,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరశింహారావు,మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు. ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిఎబాబురెడ్డి. "మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీబాష,మాజీ సర్పంచ్ ఉలవా గోపి,సొసైటి అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వరరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డి,వర్షం ఫిరోజ్,ఆర్యవైశ్య సంఘం నాయకులు తాతా సత్యన్నారాయణ,కొత్తూరి శ్రీను,సిసికెఆర్ శ్రీనివాసరెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబుబ్‌బాషా,షేక్ మస్తాన్‌వలి,నగర పంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్‌యాదవ్,ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహం,అధికార ప్రతినిధి కోగర వెంకట్రావ్,ఆవుల సంజీవరెడ్డి,సంగు గోపాల్‌రెడ్డి,ముక్కు శ్రీనివాసరెడ్డి,కసిరెడ్డి రమణారెడ్డి,గుంటూరి నాగిరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు భాను,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్





కార్యదర్శి వరికుంట్ల అనిల్,జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ రసూల్,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యదర్శులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,పొల్లా నరసింహారావుయాదవ్,మాజీ సర్పంచ్‌లు కాటూరి చిన్నబాబు,డాక్టర్ స్వర్ణగీత,మాజీ ఎంపిటిసి డాక్టర్ ఇమాంసాహెబ్,రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు ఎస్ఎం బాషా,జిల్లా అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్, రోళ్ళ శ్రీను, ముని శ్రీను, జిల్లా కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ,ఎంపి మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్,మైనార్టీ యూత్ నాయకులు షేక్ ఖాసిం,సురేష్,షేక్ మౌలాలీ,ఖల్‌నాయక్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామల పాల్గొన్నారు.

# ఇంటూరి సౌజన్యకు మద్దతుగా కదిలిన మహిళాసైన్యం

- కందుకూరులో టిడిపి ఇంటింటి ప్రచారంకు జనాదరణ

కందుకూరు, మేజర్‌న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గం నుంచి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ఆయన సతీమణి ఇంటూరి సౌజన్య కొనసాగిస్తున్న ఇంటింటి ప్రచారానికి పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటిస్తున్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని 17వ వార్డు రావిచెట్టు అరుగు, గోపాల్ నగర్ మరియు శ్రీనగర్ కాలనీ ప్రాంతాలలో ప్రచారం కొనసాగగా, వార్డు ప్రజలు, మహిళలు,





కార్యకర్తలు ఆమెకు స్వాగతం పలుకుతూ ప్రచారంలో అడుగులు వేశారు. సౌజన్య ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, తెలుగుదేశం పట్ల, ఇంటూరి నాగేశ్వర రావు పట్ల చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శంఖారావం కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రచారం చేశారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, యువతకు భారీగా ఉద్యోగాలు, బీసీలకు రక్షణ చట్టం, రైతన్నలకు ఆర్థిక సహాయం పథకాల గురించి వివరించారు. ప్రజలందరి బాధలు తొలగిపోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఎంతో అవసరమని, ఇక్కడ కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావును గెలిపించుకోవడంతోపాటు అక్కడ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకున్నప్పుడే భావితరాల భవిష్యత్తు బాగుపడుతుందని సౌజన్య అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు ముచ్చు బ్రహ్మయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చు లక్ష్మి రాజ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, మాజీ కౌన్సిలర్ ముచ్చు వరమ్మ మరియు వార్డు మహిళలు పట్టణ మహిళ కమిటీ సభ్యులు గల్లా రాధాకృష్ణ, గల్లా హరిబాబు, గుమ్మడి శివకృష్ణ, గుమ్మడి ప్రసాదు, తూపిలి వెంకట్రావు, ముచ్చు వెంకయ్య, పిరతల బాలాజీ, దార్ల శ్రీను, పందిపాటి మధుసూదన్, దార్ల మాలకొండయ్య అశోక్ మరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరికలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులో తెలుగుదేశం పార్టీ ఫుల్ జోష్ లో దూసుకుపోతోంది. అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఆ పార్టీని వదిలి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకుంటున్నారు. శనివారం గుడ్లూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన పంచాయతీ వైస్ సర్పంచ్ టెంకం కొండయ్య, చేతల





వెంకటేశ్వర్లు, దాసరి మురళి, ఇంకా పలువురు టిడిపిలో చేరారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాయుడుపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు టి మల్లికార్జున, బొర్రా మల్లికార్జున, బొక్క కొండలరావు, రాజశేఖర్ ఆధ్వర్యంలో వీరంతా టిడిపిలో చేరారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఎలాంటి చిన్న ఇబ్బంది వచ్చినా తనను నేరుగా కలవచ్చని నాగేశ్వరరావు వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చిత్తారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం

- కనిగిరి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి - వైకాపా వీడి 56 కుటుంబాలు టీడీపిలో చేరిక





కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని పి.సి.పల్లి, సీ.ఎస్.పురం, కనిగిరి పట్టణానికి చెందిన 56 కుటుంబాలు వైకాపాను వీడి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో శనివారం టీడీపిలో చేరారు. వైకాపా వీడి టిడిపిలోకి చేరిన వారికి ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పీసీపల్లి మండలం పెద =ఇర్లపాడు గ్రామం నుంచి 26 కుటుంబాలు, తలకొండపాడు 2 కుటుంబాలు, అడవిలోపల్లి 2 కుటుంబాలు, కనిగిరి పట్టణానికి చెందిన మోటార్ ఫీల్డ్ వర్కర్లు 20 కుటుంబాలు, సీ.ఎస్.పురం మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన 6 కుటుంబాలు వైకాపాను వీడి టీడీపీలో చేరారు. ఈ సంధర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపాను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైకాపా పాలనలో అరాచకాలు, అక్రమాలు, దాడులు తప్పా అభివృద్ధి ఏమి జరగలేదని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని తెదేపా అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అందుకే వేలాది మంది వైకాపాను వీడి తెదేపాలో చేరుతున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీడీపిని గెలిపిస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీపల్లి, సీఎస్ పురం మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, బొమ్మనబోయిన వెంగయ్య, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, ఎన్.మాలకొండయ్య బత్తుల వేంకటాద్రి, ఏ.రామకృష్ణంరాజు, డి.నాగరాజు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రాభివృద్ధి కాంక్షించే యువత అలయన్స్‌కు ఓటు వేయాలి:అనగాని




రేపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రాభివృద్ధికి పాటుపడే నేతను గుర్తించి, ఆలోచించి ఓటు హక్కు పొందిన యువత సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు వేయాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో నూతన ఓటర్ల పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. నియోజకవర్గంలోని నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి రేపల్లె టౌన్, రూరల్ మండలం నుండి నూతన ఓటర్లు పెద్దసంఖ్యలో హాజరైయ్యారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ యువత తొలిసారిగా వేసే ఓటు దేశ,రాష్ట్ర గతిని మార్చేదిగా ఉండాలన్నారు. దేశ, రాష్ట్ర గతిని మార్చగల నేత చంద్రబాబు మాత్రమేనని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నో ఐటీ కంపెనీలు ప్రారంభించి యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు కృషి చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కంపెనీలను తరిమివేశారన్నారు. సైకో పాలల్లో రాష్ట్రం 30 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిందన్నారు. భావితరాల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని చెప్పారు. రాష్ట్రానికి రాజధాని లేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, అభివృద్ధి అంతకంటే లేదు, ప్రశ్నించే తత్వాన్ని ఉక్కు పాదంతో అణిచివేస్తూ అరాచక పాలన సాగిస్తున్న వ్యవస్థను చూస్తున్నాము. యువత మేల్కొనాలి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి అభివృద్ధి, రాబోవు తరాలకు మంచి జరగాలననే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పడి సైకో పాలనపై యుద్ధం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రం వేలకోట్ల రూపాయల అప్పులు ఊబిలో కూరుకుపోయిం దని రానున్న తరాలు పై కూడా అప్పులు పెనుబారంగా మారనున్నాయి వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం 28వేల ఎకరాల భూమిని సేకరించి అభివృద్ధి చేయాలని చూస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి అమరావతిని నాశనం చేసి రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని విమర్శించారు. తాను జైలుకు వెళ్లాడు కాబట్టి అందరిని జైలుకు పంపించాలని అక్రమ కేసులు పెడుతూ చంద్రబాబు నాయుడుని వేధింపులకు గురిచేశారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మీ మనసుకు నచ్చిన వారికి ఓటేయాలని నూతన ఓటర్లకు సూచించారు. యువతకు, మహిళలకు అద్భుతమైన పథకాల ద్వారా చేయూతను అందించేందుకు తెలుగు దేశం ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని తెలుగు దేశం పార్టీ నినాదమని అందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. పరిపాలన వికేంద్రీకరణ మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేస్తూన్న జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారని ఆరోపించారు. అనంతరం అనంతరం నూతన ఓటర్లతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. టిడిపి, జనసైనికులు రాష్ట్రంలో కొనసాగు తున్న దుర్మార్గపు పాలనను అంత మొందించేం దుకు సైనికులు వలె పనిచేసి టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండయ్య చౌదరి, శివరామకృష్ణ, కళ్యాణ్, హైమ, నాగబాబు, సురేష్, నరేంద్ర, నూతన ఓటర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విక్రమ్ హైస్కూల్లో టెన్త్ విద్యార్థులకు ఘన వీడ్కోలు

- అలరించిన విద్యార్థుల నృత ప్రదర్శన -




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని రామ్ నగర్ 8వ లైన్‌లో ఉన్న విక్రమ్ హైస్కూల్లో శనివారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక అత్యంత వైభవంగా జరిగింది. స్కూల్ కరస్పాండెంట్ నరేంద్ర, డైరెక్టర్ ఎం.చిరంజీవిలు పర్యవేక్షణలో ఈ వేడుక ఉత్సాహంగా జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యంతో ప్రతీ విద్యార్థి ముందుకు సాగాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్ళు కావ్య, జ్యోతి, పర్వీన్, అనురాధ, రాధిక, మేరీ, కోటేశ్వరి, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఇందిరమ్మ అభయ హస్తం

- కొండేపిలో ప్రారంభించిన శ్రీపతి ప్రకాశం



కొండేపి, మేజర్‌న్యూస్ : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ అభయ హస్తం కొండేపి నియోజకవర్గంలోని కొండేపి మండలంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేపి అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీపతి ప్రకాశం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి నెలకి రూ 5000 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను మొదటి గ్యారెంటీ ఇందిరమ్మ అభయ అభయ హస్తం 5000 రూపాయలు ప్రతి కుటుంబానికి ఇస్తామని తెలిపారు. మండల అధ్యక్షులను నియమించి నియామక పత్రాలను అందజేశారు. ప్రతి మండల అధ్యక్షుడు వంద మందిని ఇందిరమ్మ అభయహస్తం మండల కోఆర్డినేటర్లుగా నియమించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ కమిటీలు బూత్ కమిటీ ఉండాలని కనీసం పోలింగ్ బూత్‌లలో ఇద్దరిని మూడు రోజుల్లో నియమించాలని ఆదేశాలు ఇచ్చారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాబోతుందని బిజెపి వైసిపి ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఈ సందర్భంగా శ్రీపతి తెలిపారు. మండల అధ్యక్షులు ప్రతిరోజు మూడు గ్రామాల సందర్శించాలని ప్రతి ఇంటికి ఇందిరమ్మ అభయహస్తం హామీ కరపత్రం చేరాలని మండల అధ్యక్షులు కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల అధ్యక్షులు దార్ల ఆంజనేయులు, మర్రిపూడి మండల అధ్యక్షులు ఎం.మాలకొండయ్య, కొండేపి మండల అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, జరుగుమల్లి మండల అధ్యక్షులు కాకి రాజా రావు, పొన్నలూరు మండల అధ్యక్షులు నీలం కృష్ణరావు, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఎస్కే రసూల్, జిల్లా సీనియర్ నాయకులు దండేల కృష్ణ, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సైకో జగన్‌ను గద్దె దించాలి

చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలి

టిడిపి పాలనలోనే ప్రజాభివృద్ధి,

రాష్ట్రాభివృద్ధి సాధ్యం

30వ డివిజన్‌లో

'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సైకో జగన్‌ను గద్దె దించి, చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం నగరంలోని 30వ డివిజన్‌లో నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేశారు. టిడిపి అధికారంలోకి వస్తే చేయబోయే పనులు, పథకాలు గురించి వివరించారు. చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, దాయినేని ధర్మ, షైక్ కపిల్ బాషా, బండారు మదన్, 30వ డివిజన్ అధ్యక్షులు నత్తల కనకారావు, కొల్లాబత్తిన అనిల్, నూతలపాటి ప్రసాద్, కసుకుర్తి అంకరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సీఎం కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

బాపట్ల మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. మార్చి 10న ఆదివారం బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం పిచ్చుకుల గుడిపాడు గ్రామ పరిధిలో జరగనున్న సిద్ధం సభకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేయుచున్న నేపథ్యంలో శనివారం జిల్లా ఎస్పీ భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి పోలీసు అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు చేసినారు. అనంతరం హెలిప్యాడ్ నుండి సభా వేదిక వద్ద వరకు కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించారు.ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు విధులను నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశంలో నిర్దేశించిన సమయానికి విధులలో హాజరుగా ఉండాలన్నారు. సిద్దం సభకు భారీ సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా మొత్తం సుమారు 4,200 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. వీరిలో 4 గురు ఎస్పీ లు, 14 మంది అడిషనల్ ఎస్పీ లు, 21 మంది డిఎస్పీ లు, 92 మంది సిఐ లు, 292 మంది ఎస్.ఐ లు ఉన్నారు. వీరు కాకుండా ఏ.అర్ ఫోర్స్ సుమారు 400 మంది,స్పెషల్ ఫోర్స్ సుమారు160 మంది ఉన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక ప్రాంతం, గ్యాలరీలో, ర్యాంప్ కు ఇరువైపులా విధులు నిర్వహించే పోలీస్





అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పదివేలకు పైగా బస్సులు ఇతర భారీ వాహనాలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా 338 ఎకరాలలో పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ పార్కింగ్ ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది ఒక వరుస క్రమంలో వాహనాలను పార్కింగ్ చేయించాలన్నారు. బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాల దారి మళ్లింపు ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు సిబ్బంది ఎంతో సంయమనం వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలన్నారు. మార్చి 10న ఆదివారం ఉదయం 10 గంటల నుండి వాహనాల దారి మళ్లింపు చేపట్టాల న్నారు. నెల్లూరు వైపు నుండి ఒంగోలు మీదుగా హైదరాబాదు వైపు వెళ్ళు భారీ వాహనాలను ఒంగోలు సౌత్ బైపాస్ నుండి సంఘమిత్ర హాస్పిటల్, కర్నూల్ రోడ్డు, చీమకుర్తి, పొదిలి దొనకొండ అడ్డరోడ్డు మీదుగా హైదరాబాద్ కు దారి మళ్ళించాలన్నారు. హైదరాబాద్ వైపు నుండి ఒంగోలు వైపుకు వచ్చు భారీ వాహనాలను సంతమాగులూరు అడ్డరోడ్డు, వినుకొండ, మార్కాపురం, పొదిలి, చీమకుర్తి మీదుగా దారి మళ్ళించాలన్నారు. నెల్లూరు వైపు నుండి ఒంగోలు మీదుగా హైదరాబాదు వైపు వెళ్ళు సాధారణ వాహనాలను మేదరమెట్ల వద్ద నుండి నామ్ హైవే పై అద్దంకి, సంతమాగులూరు మీదుగా మళ్ళించాలన్నారు. ఒంగోలు వైపు నుండి విశాఖపట్నం వైపు జాతీయ రహదారి 16 పై వెళ్ళు వాహనాలను త్రోవగుంట నుండి జాతీయ రహదారి 216 పైకి దారి మళ్లించి చీరాల, బాపట్ల, మచిలీపట్నం మీదు గా మళ్ళించాలన్నారు. ఒంగోలు వైపు నుండి విజయ వాడ, గుంటూరు వైపు జాతీయ రహదారి16 పై వెళ్ళు వాహనాలను త్రోవగుంట, చీరాల, బాపట్ల, పొన్నూరు మీదుగా దారి మళ్ళించాలన్నారు.ఒంగోలు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళ్ళు వాహనాలను త్రోవగుంట, చీరాల, పర్చూరు మీదుగా దారి మళ్ళించాలన్నారు. విశాఖపట్నం నుండి ఒంగోలు, చెన్నై వైపు వెళ్ళు వాహనాలను నర్సాపురం, మచిలీపట్నం, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా దారి మళ్ళించాలన్నారు. గుంటూరు నుండి ఒంగోలు, చెన్నై వైపు వెళ్ళు వాహ నాలను బుడంపాడు అడ్డరోడ్డు నుండి పొన్నూరు, బాప ట్ల, చీరాల,త్రోవగుంట మీదుగా మళ్ళించాలన్నారు. చిలకలూరిపేట వైపు నుండి ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్ళు వాహనాలను పర్చూరు, చీరాల, త్రోవగుంట మీదుగా దారి మళ్ళించాలన్నారు.16 వ నంబర్ జాతీయ రహదారి పై మేదరమెట్ల గ్రోత్ సెంటర్ నుండి బొల్లాపల్లి టోల్ ప్లాజా వరకు ఎటువంటి వాహనాలను అనుమతిం చరాదని కేవలం సిద్ధం సభ ప్రాంగణానికి వచ్చు వాహ నాలను మాత్రమే అనుమతించాలన్నారు. అనంతరం హెలిప్యాడ్ నుండి సభా వేదిక వద్ద వరకు కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు తెలియచేశారు.

## ఆలయ పవిత్రతను కాపాడండి

### - బీజేపీ నాయకులు వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అత్యంత పురాతనమైన దక్షిణ కాశీగా పేరు పొంది శ్రీమద్విరాట్ పోతులూరి సేవితం బోనర్చి మహిమ ని తమైన ప్రాచీన దేవాలయముగా సిద్దులచే సేవించబడిన దేవస్థానం శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి వారి దేవస్థానం. మన రాష్ట్రంలో పాతాళం నందు వెలసిన( ఏకైక ) నాగేశ్వర క్షేత్రం. గిద్దలూరు గ్రామంలో గల ప్రధాన శివాలయం శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి మాత్రమే. ప్రతి శివరాత్రి మాఘ మాసంలో వచ్చు రోజు, కార్తీక పౌర్ణవి కి స్వామివారి గర్భ ఆలయం ఉపరితలం పై వచ్చే నీటి బిందువలచే దేవతలచే స్వామివారికి అభిషేకం ప్రత్యేకం. ఇంత పవిత్రమైన గుడిలో లింగోదర్భవ కాలము అభిషేకం నందు వైయస్సార్సీసిపి గిద్దలూరు సమన్యయ కర్త కనీసం పద్ధతులు పాటించకుండా పంచ లేకుండా, చొక్క, పాయింట్‌తోనే పూజలు నిర్వర్తించడం జరిగినది. ఇటువంటివి మరల పునరా వృత్తం కాకుండా ప్రస్తుత నాయకులు, ఆలయ యాజమాన్యము, పోలీసులు తీసుకోవాలని కోరుకుంటున్నాను. బిజెపి గిద్దలూరు నియోజకవర్గ నాయకులురాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్, గిద్దలూరు రూలర్ అధ్యక్షుడు కాకునూరి తిరుపాల రెడ్డి పాల్గొనడం జరిగినది.

## నియోజకవర్గ టీడీపీ జనసేన పార్టీల సర్వ సభ సమావేశం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 11వ తేదీన రేపల్లె నియోజకవర్గం ఉమ్మడి జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు తెలిపారు.శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుంద న్నారు. కావున నియోజకవర్గంలోని జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం తెదేపా జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు దూళ్ళ సురేష్ ఉపాధ్యక్షులు మొహమాటం పృద్వి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి



రాంబాబు బాపట్ల పార్లమెంటరీ యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు తెదేపా చెరుకుపల్లి టౌన్ అధ్యక్షులు నాగుల పున్నారావు బలుసులపాలెం తెదేపా పార్టీ అధ్యక్షులు పేరం శంకర్ కాటూరి శ్రీహరి జనసేన పార్టీ నాయకులు తురిమెళ్ళ పవన్ కళ్యాణ్ బడే శివ సుబ్రహ్మణ్యం నరాలశెట్టి శ్రీమన్నారాయణ పోతన శెట్టి వెంకట్ గాదె చందు తదితరులు పాల్గొన్నారు.

## రజకుల విద్యా వికాసం సామాజిక చైతన్య సదస్సు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రధాన డిమాండ్తో కనిగిరి నియోజకవర్గం ప్రాంతీయ రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గొల్లపల్లిలో జరిగే రజక విద్యా వికాస చైతన్య సదస్సులో నియోజకవర్గంలోని రజకులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెలిగండ్ల మండల అధ్యక్షులు బొప్పరాజు లక్ష్మీనారాయణ కోరారు. కనిగిరి నియోజకవర్గం ప్రాంతీయ రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గొల్లపల్లిలో జరిగే రజక విద్యా వికాస చైతన్య సదస్సులో నియోజకవర్గ ంలోని రజకులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెలిగండ్ల మండల అధ్యక్ష బొప్పరాజు లక్ష్మీనారాయణ కోరారు ఈ సందర్భంగా వెలిగండ్ల మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో ఉన్న రజకులని శనివారం కలిసి కార్యక్రమంలో పాల్గొని రజక విద్యా వికాస



చైతన్య సదస్సు జయప్రదం చేయాలని కోరారు ఈ సందర్భంగా మండలంలో గ్రామాలలో రజక విద్యా చైతన్య సదస్సు వాల్ పోస్టర్లను పాంప్లెట్లను రజకులకు అందజేసి చైతన్య పరచడం జరిగినది కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, దేవరకొండ రమణయ్య, బొప్పరాజు నరసింహారావు, వెంకటేశ్వర్లు, రజకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక సేవ కలిగి ఉండాలి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాలలో విద్యార్థులకు వివిధ రకాల పనులపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని బాపట్ల జిల్లా ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ వెల్నీ అన్నారు. శనివారం మండలంలోని ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో కావూరు యేమి నేని వారి పాలెం గ్రామాలలో ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాల్లో ఉన్న వివిధ రకాల పనులను గుర్తించి వాటి యొక్క ప్రాముఖ్యతను భావి భారత విద్యార్థులకు తెలియజేయడమే అన్నారు. విద్యార్థుల్లో సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కలిగించి వారిలో చైతన్యం తీసుకురావడమే తమ ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. విద్యార్థులు గ్రామాల్లోని పంట పొలాలు నెలల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమాలు వారం రోజులు పాటు ఈ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర్ రత్న ప్రసాద్ ఆరంభక సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. వీరప్రసాద్ మాజీ ఎంపిటిసి ఆర్. సునీత కావూరు ఎంపిటిసి కే.సుమలత కావూరు సర్పంచ్ చెల్లు జ్యోతి ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ కె. కృపావళి కావూరు ఏమి నేని వారి పాలెం గ్రామాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పలువురు వైయస్సార్సీపి లో చేరిక

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల ఆకర్షితులైన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వేమూరు నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. శనివారం సాయంత్రం అద్దేపల్లి మసీదు సెంటర్లో జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభకు గ్రామ పార్టీ అధ్యక్షుడు కుందేటి రమేష్ అధ్యక్ష వహించారు. ఈసందర్భంగా వెల్లటూరు ఎస్టి కాలనీకి చెందిన పలువురు,భట్టిప్రోలు-అద్దేపల్లి గ్రామాలకు చెందిన పలువురు ముస్లిం యువకులు పార్టీలో చేరగా వారికి అశోక్ బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయిచన్నయ్య, ఎంపీపీ దావూరి వెంకటలలిత మల్లేశ్వర రావు,జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.ఈ



సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ ఆదివారం జగన్మోహన్ రెడ్డి పాల్గొనే "సిద్ధం" సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# రథోత్సవం సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు







పొదిలి,మేజర్‌న్యూస్: శ్రీ పార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి రథోత్సవం సంధర్భంగా శనివారం గునుపూడి వరలక్ష్మమ్మ,సుబ్బారావు చారిటబుల్ ట్రస్టు,గునుపూడి లక్ష్మితాయారమ్మ,చెంచయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక చిన్నబస్టాండ్‌లోని గోపాల క్రిష్ణా డాల్ మిల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని జిసి సుబ్బారావు,సునిత,,గునుపూడి భాస్కర్, గునుపూడి మాధవి,గునుపూడి మధు,వెంకట పద్మావతిలు ప్రారంభించారు.స్థానిక విశ్వనాధపురంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు ప్రారంభించారు.విశ్వనాధపురంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద గుంటూరి నాగిరెడ్డి,దేరంగుల తిరుపతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినమ అన్నదాన కార్యక్రమాన్ని వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,ఉడుముల పిచ్చిరెడ్డిలు ప్రారంభించారు.ఆయా కార్యక్రమాల్లో వైకాపా జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్ వై వెంకటేశ్వర్లు,మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరశింహారావు,మండల కన్వినర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,పట్టణ కన్వినర్ షేక్ నూర్జహాన్‌బేగం,ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్, నగర పంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్‌యాదవ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు,అధికార ప్రతినిధి కోగర వెంకట్రావ్,మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్‌గుంటూరి పిచ్చిరెడ్డి,ముక్కు శ్రీనివాసరెడ్డి,వాకా సుబ్బారెడ్డి,పెమ్మని ఓంకార్,బోణం పిచ్చిరెడ్డి,ఆవుల జయరామిరెడ్డి,సంగు గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కళ్యాణ, గండదీప, హంసవాహన గ్రామోత్సవం

## - శ్రీనారాయణస్వామి దేవస్థానంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానములో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం దేవస్థానం నందు స్వామివారికి ప్రత్యేక పూజలను దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదుశర్మల ఆధ్వర్యంలో నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించిన కళ్యాణమండపం నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామిలను ప్రతిష్టించి వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య మేళతాళాలు అశేష భక్తజనుల మధ్య దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ దంపతులు ఇఓ గిరిరాజ నరసింహబాబు దంపతుల ధ్వర్యంలో ఘనంగా కళ్యాణమహోత్సవం నిర్వహించి అనంతరం ముత్యాల తలంబ్రాలుపోసి కర్పూరహారతులు ఇచ్చి వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించి తదుపరి చైర్మన్, ఇఓ, ఉభయదాతలకు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం వేలాదిమంది భక్తుల గోవిందనామస్మరణతో కోవిలంపాడు మిట్టపాలెం పరిసరాల గ్రామాల నుండి భారీసంఖ్యలో భక్తులు ఉపవాసదీక్షతో ప్రమీదలలో దీపాలు వెలిగించుకుని తప్పెట్లతో దేవస్థానం వరకు వచ్చి స్వామివారికి సమర్పించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన హంసపూల వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామిలను నెలకొల్పి ముందుగా దేవస్థానం చైర్మన్ ఆదినారాయణ,ఇఓ నరసింహబాబు, మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, ఉభయదాతలు చావా వెంకటసుబ్బయ్య, చావా రవికుమార్, చావా వెంకటరత్నం, చావా వెంకటేశ్వర్లు,చావాసుబ్బారావు,తదితరులు పూజలు నిర్వహించి మిట్టపాలెం కోవిలంపాడు గ్రామాలలో మేళతాళాలు తప్పెట్లు సాంస్కృతిక నృత్యాలతో మిరుమిట్లుగొల్పే బాణసంచా పేలుళ్లతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.పామూరు సిఐ రామానాయక్,సీఎస్ పురం, పామూరు యస్ఐలు ప్రేమ్ కుమార్,సైదులుబాబు,పలువురు యస్ఐలు పోలీసుసిబ్బంది,పటిష్ట బందోబస్తు నిర్వహించగా దేవస్థానం వారు, భక్తులు, స్థానికులు పోలీసువారి సేవలను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు దేవస్థానం సిబ్బంది భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మహాశివరాత్రి ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజ నరసింహబాబు, చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# పేద విద్యార్థికి రోటరీ క్లబ్ సాయం

చీరాల, మేజర్ న్యూస్: పేద విద్యార్థి చదువుకునేందుకు ఫీజు చెల్లింపుకై రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల డాక్టర్ కావ్య చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేసింది. స్థానిక రోటరీ సామాజిక భవనంలో శనివారం పేద విద్యార్థి అయిన బండారు జగదీష్‌కు ఎంఎస్‌సి రెండో సంవత్సర ఫీజు చెల్లింపుకై రోటరీ క్లబ్ సభ్యులు



డాక్టర్ కావ్య చేతుల మీదుగా నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కావ్య మాట్లాడుతూ చెరుకుపల్లి శ్రుతి నర్సింగ్ కాలేజ్‌లో బండారు జగదీష్ అనే పేద విద్యార్థి రెండో సంవత్సరం చదువు తున్నాడని ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాడని గుర్తించిన రోటరీ క్లబ్ సభ్యులు రూ. 20వేలు ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్య క్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, బి హేమంత్‌కుమార్, దోగుపర్తి వెంకట సురేష్, జీవై ప్రసాద్, పూర్ణచంద్రరావు, శంకర్ రెడ్డి, ప్రతాప్, బాల వెంకటేశ్వరరావు, జాలాది కృష్ణ తదితర రోటరీ క్లబ్ సభ్యులున్నారు.

# కరణం బలరాం సిద్ధం సభ పరిశీలన

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి హాజరవుతున్న సిద్ధం సభను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 10వ తేది అద్దంకిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి పాల్గొంటున్న సిద్ధం సభను శనివారం కరణం బలరాం జిల్లా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కరణం బలరాం అధికారులకు సిద్ధం సభకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు అందజేసి, సభ విజయవంతంగా



జరిగే విధంగా అన్ని వసతులు సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యమంత్రి కోఆర్డినేటర్ తలసీల రఘురాం, అద్దంకి నియోజకవర్గ ఇంచార్జి పానెం హానిమిరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ పార్వతులు కళ్యాణం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో గల గంగ భ్రమరాంబ చెన్న మల్లేశ్వరి స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యంపిడిఓ కొర్రపాటి కవిత చౌదరి దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణం మహోత్సవంను నిర్వహించారు. స్వామి వార్ల కళ్యాణం



అర్చక స్వాములు సీత రామశాస్త్రి, శ్రీనివాస శాస్త్రి కన్నులు పండగుగా నిర్వహించారు. భక్తులు తీర్ధ ప్రసాదలను అందచేశారు.

# వైకాపా 9 వార్డు ఇంఛార్జిగా ఇద్దరు నియామకం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 9 వార్డుకు వైకాపా ఇంచార్జులుగా వాల్మీకి కమ్యూనిటీకి చెందిన చిల్లా సాయి, కేతినేని శ్రీనివాసులను నియమించినట్లు కనిగిరి వైకాపా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. 9 వార్డు కౌన్సిలర్ కుటుంబసభ్యులు టీడీపి లో చేరినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నూతనంగా నియమితులైన ఇంచార్జులు పర్యవేక్షిస్తారని చెప్పారు.వార్డులో



పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పీడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సిహెచ్ సాల్మన్ రాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# వృద్ధ మహిళలకు నిత్యవసర సరకులు, చీర, జాకెట్, పండ్లు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏపి ఎన్‌జిజిఓస్ అసోసియేషన్ మహిళా విభాగం నగరంలోని బలరాం కాలనీలోని ఉషోదయ వృద్ధాశ్రమం నందు దయనీయంగా ఉన్న వృద్ధ





మహిళలకు నిత్యవసర సరుకులు, చీర, జాకెట్‌తో పాటు స్వీట్లు, పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె.శరత్ బాబు, కార్యదర్శి ఆర్.సిహెచ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ మాధవి, జిల్లా చైర్మన్ కోటేశ్వరమ్మ, జిల్లా కన్వీనర్ శిరీషా, తాలూకా చైర్మన్ జ్యోతి, జిల్లా, పట్టణ కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, శివకుమార్, కిషోర్, సునీల్, ప్రసన్న, విజయలక్ష్మి, రత్నరాణి, అంజనాదేవి, పద్మశ్రీ, షమ్మీ, జమీలా, కిరణ్మయి, సరస్వతి, బేగం, సునీలకుమారి, మల్లికా ప్రణతి, ఉషారాణి, పద్మావతి, మాలతీ, మహిళలు పాల్గొన్నారు.

# టీడీపీ, జనసేన భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద తెలుగు దేశం జనసేన నాయకులు



భక్తులకు పులిహోర మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి,కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సందర్శించి టిడిపి జనసేన నాయకుల సేవలను అభినందించి ఇదేవిధంగా టిడిపి, జనసేన నాయకులు సమన్వయంతో సమిష్టిగా కృషిచేసి టిడిపి జనసేనల అభివృద్ధి చేయాలని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా నారాయణస్వామి దేవస్థానం భైరవకోన దర్శించుకునేందుకు వచ్చు భక్తులకు మజ్జిగ పులిహోర పంపిణీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# మాలకొండ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న బుర్రా మధుసూదన్ యాదవ్

వలేటివారిపాలెం,మేజర్‌న్యూస్: వలేటివారిపాలెం మండలం పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం లో శనివారం కందుకూరు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం పుణ్యప్రదం అని అన్నారు. భక్తుల కోర్కెలు తీర్చే దైవం మాలకొండ అభివృద్ధి చెందిన తీరు ప్రశంసనీయం అని అన్నారు. తిరుమల ఏడుకొండల స్వామి ఆలయం మెంబర్ గా నేను ఆధ్యాత్మిక సేవలు అందించిన అనుభవాన్నీ మాలకొండ శ్రీ మాల్యాద్రి



లక్ష్మి నరసింహ స్వామీ దేవస్థానం అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈసందర్భంగా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి, జె సి యస్ కో ఆర్డినేటర్ అనుమోలు వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

# గోరంట్ల రవికుమార్ నియమకంపై హర్షించిన తెలుగు తమ్ముళ్లు



కురిచేడు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ తరపున ఇన్చార్జిగా విద్యావేత్త ఒంగోల్ హర్షిని విద్య సంస్థల డైరెక్టర్, మంచి సామాజికవేత గోరంట్ల రవికుమార్ నియామకం పట్ల కురిచేడు మండల తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రం సినిమ మహల్ సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కురిచేడు మండల దేశం పార్టీలో రెండు వర్గాలుల్లో ఒక వర్గం వారు దర్శి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా గోరంట్ల రవికుమార్ నియమకాన్ని తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్వాగతిస్తున్నట్లు, శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయం ముందు ఆనందాన్ని పంచుకున్నారు. మండలంలోని మరో వర్గం తెలుగు తమ్ముళ్లు తమ అభిప్రాయాన్ని సేకరించలేదని అందరినీ సమన్వయపరిచే వ్యక్తి సమయంలో తమకు అవసరమని అలాంటి సమర్ధత కలిగిన నాయకుడిని, దర్శి నియోజకవర్గంలో పూర్తిగా పరిచయం ఉన్న నాయకున్ని మాత్రమే నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తే బాగుంటుందని తమ అభిప్రాయాన్ని వెలబుచ్చుతున్నారు. మండలంలో తెలుగు తమ్ముళ్లు లో ఉన్న రెండు వర్గాల పోరు చూస్తూ తెలుగుదేశం పార్టీ నాయకుల్లో కార్యకర్తల్లో అభిమానుల్లో సందేహాలు అయోమయంలు ఏర్పడ్డాయి. ఏదేమైనప్పటికీ ఈ సమయంలో ఇరువర్గాల వారిని సఖ్యత తో ఏకాభిప్రాయం ఒక తాటిపై నడిపించాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలుగు తమ్ముళ్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా శనివారం మాత్రం మండల టిడిపి నాయకుడు గంధం గురునాథం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎవరిని దర్శి నియోజకవర్గానికి అభ్యర్థిగా ప్రకటిస్తే వారికి తమ వంతు పూర్తి మద్దతు ఉంటుందని అన్ని విషయాలు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి దర్శి నియోజకవర్గం గురించి అణువణువు తెలుసని అన్ని ఆలోచించి గెలిచే అభ్యర్థిని సమర్థవంతం కలిగిన అభ్యర్థిని దర్శి నియోజకవర్గం లో ఉంచుతారని ఆ నమ్మకం మాకుందిని కనుక దర్శి నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమించిన గోరంట్ల రవికుమార్ కు పూర్తిగా మద్దతు ఇచ్చి మండలం తరపునుంచి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలుగు తమ్ముళ్ల సత్తాను చూపి తమ మండలంలో మెజార్టీ తెలుగుదేశానికి అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే గడ్డం బాలయ్య మాట్లాడుతూ దర్శి నియోజకవర్గానికి అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని సమయాల్లో తే పలికే మంచి గుణగణాలు కలిగిన అభ్యర్థి గోరంట్ల రవికుమార్ అని తాను ఆధ్వర్యంలో జరిగిన రెండు మూడు కార్యక్రమాల్లో పూర్తిగా తెలుగు తమ్ములకు సహాయ సహకారాలు అందించారని తెలుగు తమ్ముళ్లు ఉత్సాహాన్ని కల్పించారని అందుకే గోరంట్ల రవికుమార్ విషయంలో పూర్తిగా విశ్వాసంతో ఉన్నామని బీసీ ఎస్టీ ఎస్సీ వర్గంలోని ప్రతి ఒక్కరూ మండలంలో తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని తెలుగుదేశం పార్టీపై నారా చంద్రబాబు నాయుడు పై అత్యంత విశ్వాసం తో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమతం నాగిరెడ్డి, శివ శంకర్, కోలిశెట్టి కాశి, మోషే, బిక్షాలు, చిన్న సుబ్బారావు, మక్కెన రోశయ్య, జోగయ్య, దాసరి ఏడుకొండలు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



## 'సిద్ధం' సభకు అందరూ సిద్ధం కండి

### - బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి

కురిచేడు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి రాష్ట్రఅధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదివారం అద్దంకి నియోజకవర్గంలో మేదరమెట్ల బైపాస్ సమీపము నందు మధ్యాహ్నం రెండు గంటలకు ఏర్పాటు చేయనున్న సిద్ధం మహాసభకు కురిచేడు మండలంలోని వైయస్సార్సీపి మండల నాయకులు కార్యకర్తలు బూచేపల్లి కుటుంబ - వైయస్సార్ అభిమానులు హాజరుకావాలని శనివారం మండల పార్టీ కార్యాలయం నందు హాజరైన దర్శి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభ ద్వారా రెడ్డి మన కోసం ఐదు సంవత్సరాల అహర్నిశలు కష్టపడి సేవా కార్యంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత ఆయనది. సామాజిక సేవను గ్రామీణ స్థాయికి అందజేసిన ఏకైక నాయకుడు, రాబోయే ఎన్నికల గురించి తను ఏమి కోరనున్నారు. ఆ విషయాన్ని మనకి సిద్ధం సభ ద్వారా వివరించనున్నారని ఆయన తెలిపారు. కావున ఈ సభకు మండలంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అందరూ హాజరై ఆయనకి దర్శి నియోజకవర్గం నుండి మనం ఎంత అండగా ఉన్నాము చూపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన శనివారం మండల పార్టీ కార్యాలయం నందు సాయంత్రం పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో పిలుపునిచ్చారు. 65 బస్సులు మండలానికి ఇచ్చి ప్రతి గ్రామానికి నాయకులు ద్వారా పంపించి బాధ్యతలు అప్పజెప్పి సమన్వయంతో అందరూ కలిసి ఆదివారం జరిగే సిద్ధం సభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఇచ్చిన ప్రణాళిక బద్ధమైన ఆదేశాలను విన్నారు.

## అక్కమ్మ పేరంటాలు తల్లి ఉత్సవాల్లో ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామగోపాలపురం పంచాయతీలోని కమ్మ పాడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అక్కమ్మ పేరంటాల తల్లి ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి. అక్కమ్మ పేరంటాలు తల్లి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి విగ్రహాల ఊరేగింపు గ్రామోత్సవం పలు సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ అక్కమ్మ పేరంటాల తల్లి ఉత్సవాల సందర్భంగా కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ



శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహ రెడ్డికి గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ శ్రీ అక్కమ్మ పేరంటాల తల్లి మహిమగల దేవతని భక్తుల కొంగుబంగారం అన్నారు ప్రతి సంవత్సరం అమ్మవారిని దర్శించుకుంటానని తెలిపారు. అమ్మవారి గుడి అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ, తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, మండల రైతు అధ్యక్షుడు మీనిగా కాశయ్య, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, ముక్కు వెంకట శ్రీరాములు రెడ్డి, కేసరి రమణారెడ్డి, మొటాటి సుబ్బారెడ్డి, గుంటక కోటిరెడ్డి, గుంటక నాగార్జున్ రెడ్డి, సానా జైపాల్ రెడ్డి, వెన్న పిచ్చిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపి పాలనలో నవరత్నాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు కనిగిరి వైకాపా ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. శనివారం కనిగిరి మున్సిపాలిటీ లోని 1 వ వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తొలుత డాక్టర్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా నారాయణ యాదవ్ మాట్లాడుతూ టీడీపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు నిలిపి వేస్తారని తెలిపారు .సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శాసనసభ్యులుగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి ,పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్ రామణ బోయిన ప్రశాంతి శ్రీనివాసులు, మాజీ ఏఎంసీ చైర్మన్ వై.సరిత, హుస్సేన్ పురం సర్పంచ్ దద్దాల మంజు భార్గవి, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, పిచ్చిరెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, పెన్నా ఏడుకొండలు, కటికల వెంకటరత్నం, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజాకంటక పాలనను పారద్రోలాలి

కొండపి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు కంటకంగా మారిన జగన్నాసుర పాలనను పరదోలాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు శ్రీపతి ప్రకాశం అన్నారు. శనివారం ప్రసన్నంజనేయ స్వామి దేవస్థానం సమీపంలో పార్టీ మండల నాయకులు నియామక పత్రాలు అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును తప్పు పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. వైస్ షర్మిల రెడ్డి నాయకత్వం లో మరల కాంగ్రెస్ పార్టీ అధికారం చెపట్టనుందన్నారు కొండపి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా గుంటుపల్లి శ్రీనివాసరావుతో పాటు మర్రిపూడి, పొన్నలూరు, జరుగుమల్లి, టంగుటూరు మండలాల అధ్యక్షులు బాధ్యత లు స్వీకరించారు. కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కిసాన్ కేత్ మజ్దూర్ సెల్ నాయకులు డి.సుబ్బారెడ్డి, ప్రకాశం, బాపట్ల జిల్లాల ఎస్సీ సెల్ నాయకులు దండేలా కృష్ణ, ఆరు మండలాల సమన్వయ కర్త పి.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

### పూర్ణచంద్రరావుని పరమార్శించిన పలువురు నేతలు

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కుందుర్తి గ్రామానికి చెందిన నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వల్లెపు పూర్ణచంద్రరావు తండ్రి ఏడుకొండలు ఇటీవల మృతిచెందగా ఆయన దశదిన కార్యక్రమానికి పలువురు నేతలు హాజరై పూర్ణచంద్రరావుని పరామర్శించారు ప్రస్తుతం పూర్ణచంద్రరావు బాపట్ల ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్నారు నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వై శ్రీనివాసరావు సంతమాగులూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్న బోయిన గురు యాదవ్ సీనియర్ జర్నలిస్ట్ వల్లెపు ఏడుకొండలు గ్రామ పెద్దలు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు



## బ్లాక్ లెవెల్‌లో నారిశక్తి ఫిట్నెస్ రన్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్లాక్ లెవెల్‌లో నారిశక్తి ఫిట్నెస్ రన్ చీమకుర్తిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్, స్కూల్ డీన్ అశోక్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి మహిళ ఫిట్‌గా,దృఢంగా, ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. దేశంలో ఫిట్‌నెస్ ద్వారా మహిళలకు సాధికారత కల్పించి, మెరుగైన ఆరోగ్యం, విశ్వాసం సహకారాన్ని అందించడం ప్రభుత్వం కృషి చేస్తుందని మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్, లిడిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కమల్ సార్ ఆదేశాల మేరకు "నారిశక్తి ఫిట్నెస్ రన్ చీమకుర్తి చైతన్య స్కూల్" నందు నిర్వహించబడ్డాయి. ఈ ఫిట్నెస్ రన్‌లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, టి షర్ట్, క్యాప్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్‌వైకెఎస్ మద్దిపాడు బ్లాక్ వాలంటీర్స్ ఆనంద్, రాజేష్, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.



# రంజాన్ మాసపు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన దామచర్ల, రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరుల రంజాన్ మాసపు క్యాలెండర్‌ను ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు ఆవిష్కరించారు. శనివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ కపిల్ బాషా, కొఠారి నాగేశ్వరావు, షేక్ అజీజ్, షేక్ శిలార్, షేక్ అమ్ముల్లా, షేక్ కరిముల్లా, గోల్డ్ మున్నా, షేక్ కాలేషా బాబు, షేక్ అల్లా బక్షు, పఠాన్ జాకీర్ ఖాన్, మరియు మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలరించిన రంగభూమి కళా ప్రదర్శనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం జరిగేటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ఆల్ ఇండియా కళారంగం పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి వారి సినీ సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది. ఆ తరువాత ఆల్ ఇండియా కళా రంగం పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి, జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సభ కు అంగలకుర్తి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సభలో విశిష్ట సేవలను అందిస్తున్నటువంటి మహిళా మణులకు ఆత్మీయ చిరు సత్కారాన్ని అందించడం జరిగింది.

ఈ సత్కార కార్యక్రమంలో ఆల్ ఇండియా కళా రంగం పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు డా. చల్లా నాగేశ్వరమ్మ బాలకొండయ్య దంపతులు మరియు ప్రముఖ పారిశ్రామిక వేత్త మండవ మురళి కృష్ణ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా ధేనువకొండసుబ్బయ్య, జాలాది మోహన్, దిగ్విజయ్, మాకా ఆంజనేయులు, శ్రీమతి ఏల్చూరి, అనంతలక్ష్మి, యం.వి.వి. పి.బాబురావు రంగారావు, తదితరులు వ్యవహరించారు.





# ఒంగోలు గడ్డపై సైకిల్ హవా సాగాలి

**టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి**

**4వ డివిజన్‌లో 30 వైసీపి కుటుంబాలు టిడిపి తీర్థం**

**పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికిన దామచర్ల**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు గడ్డపై సైకిల్ హవా సాగాలి, టిడిపి గెలుపే మన లక్ష్యంగా పని చేయాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో 4వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు షేక్ సల్మాన్ భాష, వారి కుటుంబ సభ్యులు, షేక్ కరీముల్లాలతో పాటు వారి అనుచరులు సుమారుగా 30 కుటుంబాలు పార్టీని వీడారు. పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి కండవాలు కప్పి దామచర్ల స్వాగతం పలికారు. తెదేపా గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొఠారి నాగేశ్వరావు, షేక్ కపిల్ బాషా, పఠాన్ హనీఫ్ ఖాన్, 4వ డివిజన్ అధ్యక్షులు షేక్ అల్లా భక్షు, షేక్ అమ్ముల్లా, షేక్ శంషాద్దీన్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 25, 26 డివిజన్లలో....



ఒంగోలు నగరంలోని 25, 26వ డివిజన్‌లకు చెందిన వైసీపీ నాయకులు త్రిపురం రామకృష్ణ, వేమూరి సునీల్, పెరుమాళ్ళ బ్రహ్మానందం, బైసాని కిరణ్, బాబీ,నానిలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సమక్షంలో పార్టీలోకి చేరారు. వారితో పాటు వారి ఆర్యవైశ్య నాయకులు, ఇతరలు సుమారుగా 50 మందికీ జనార్దన్ పార్టీ కండవాలు కప్పి స్వాగతం పలి కారు. ఇటీవల వైసీపిని వీడి పార్టీలోకి చేరిన మిరియాల కృష్ణ బాలినేనిపై విమర్శలు గుప్పించారు. డబ్బులు కోసం నేను పార్టీ మారలేదని, బాలినేని నన్ను నమ్మక ద్రోహం చేశారని ఆరోపిం చారు. బాపూజీ కాంప్లెక్స్ ఛైర్మన్ పదవీ కూడా అడ్డదారుల్లో నియామకం జరిగిందన్నారు. పార్టీలో తగిన గౌరవం లేకనే టిడిపిలోకి వచ్చినట్లు తెలిపారు. అంతే కాని డబ్బులు టిడిపిలోకి వచ్చారని విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తు న్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో కొల్లిపల్లి సురేష్, పల్లపోతు వెంకటే శ్వర్లు, టీవీ శ్రీరామ మూర్తి, కొప్పురావూరి సురేష్, పులివర్తి అజయ్, పప్పు శ్రీను, పల్లపోతు దుర్గా ప్రసాద్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'శక్తి సదన్'లో మహిళల కోసం ఉచిత వైద్య శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మహిళాభ్యుదయ సమితి కార్యాలయమైన శక్తి సదన్‌లో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు మహిళల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళలకు ఎముకల దారుఢ్య పరీక్ష, థైరాయిడ్, షుగర్, కాల్షియం తదితర పరీక్షలు నిర్వహించి మహిళలకు తగిన సూచనలు, సలహాలను ఇచ్చి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా వైద్యులు జనరల్ సర్జన్ డాక్టర్ ఎండ్లూరి జెరూషా జాస్మీన్, గైనకాలజిస్ట్ డాక్టర్ చాపల శాంతకుమారి, దంత వైద్యురాలు డాక్టర్ సరయు, వారి సిబ్బంది పాల్గొన్నారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# నేడు సిద్ధం సభ దృష్ట్యా వాహనాలు దారి మళ్లింపు

**ప్రజలు, వాహనదారులు ప్రజలకు సహకరించాలి - ప్రకాశం జిల్లా ఎస్పీ పి. పరమేశ్వరరెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: బాపట్లజిల్లా, కొరిశపాడు మండలంలో మార్చి10న ఆదివారం జరగనున్న సిద్ధం సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో ప్రజలు సభకు విచ్చేసే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వాహనాలను దారి మళ్లించడం జరుగుతుందని ప్రకాశం జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి తెలిపారు. ఈ ఆంక్షలు మార్చి 10 ఆదివారం ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అమలులో ఉంటాయి.కావున వాహనదారులు, ప్రయాణికులు దారి మళ్లింపు ఆంక్షలను అనుసరించి పోలీసువారికి సహకరించవలసినదిగా కోరారు.

**వాహన దారి మళ్లింపు వివరాలు...**

1. నెల్లూరు వైపు నుండి ఒంగోలు మీదుగా హైదరాబాదు వైపు వెళ్ళు అన్ని వాహనాలను ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ నుండి పాత సౌత్ బైపాస్ మీదగా చీమకుర్తి, పొదిలి, మార్కాపురం,కుంట జంక్షన్, వై.పాలెం మాచర్ల మీదుగా హైదరాబాద్‌కు దారి మళ్ళించడం జరిగింది.

2. ఒంగోలు వైపు నుండి విశాఖపట్నం వైపు ఎన్‌హెచ్-16 పై వెళ్ళు వాహనాలను త్రోవగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద నుండి ఎన్‌హెచ్-216 పైకి దారి మళ్లించి చీరాల, బాపట్ల, చెరుకుపల్లి, పెనుమూడి-పులిగడ్డ వారధి, మచిలీపట్నం మీదుగా పంపడం జరుగుతుంది.

3.ఒంగోలు వైపు నుండి గుంటూరు, విజయవాడ వైపు ఎన్‌హెచ్-16 పై వెళ్ళు వాహనాలను త్రోవగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద నుండి ఎన్‌హెచ్-216పై చీరాల,బాపట్ల, పొన్నూరు మీదుగా దారి మళ్లించడమైనది.

4. ఒంగోలు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళ్ళు వాహనాలను త్రోవగుంటఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద నుండి ఎన్‌హెచ్-216పై చీరాల, పర్చూరు మీదుగా దారి మళ్లింపు

5. ఎన్‌హెచ్-16 పై మేదరమెట్ల గ్రోత్ సెంటర్ నుండి బొల్లాపల్లి టోల్ ప్లాజా వరకు ఇతర వాహనాలను అనుమతించబడవు. కేవలం సిద్ధం సభ ప్రాంగణానికి వచ్చు వాహనాలను మాత్రమే అనుమతిస్తారు.

## జగనన్న పాలనలో పేదలంతా సంతోషం

**37, 46, 17, 50, 20 డివిజన్లలో ఇళ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే బాలినేని దంపతులు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జగనన్న పాలనలో పేదలంతా సంతోషంగా ఉన్నారని, మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇళ్ల పట్టాలతోపాటు దంపతులకు వస్త్రాలు కూడా పెట్టీ ఇల్లు పట్టాలు ఇస్తున్నామని అన్నారు. శనివారం 37, 46,17, 50, 20వ డివిజన్లలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి బాలినేని శ్రీనివాసరెడ్డి, సతీమణి బాలినేని శచీదేవి హాజరైయ్యారు. వారి చేతుల మీదగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల్లో అన్ని వసతులతో కూడిన టౌన్‌షిప్ ఏర్పాటు చేస్తామని బాలినేని తెలిపారు. మీకు ఇచ్చే స్థలం విలువ సుమారు పది లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు ప్రజలకు దూరంగా ఇస్తున్నారని ఆరోపణలు చేయటం మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.